




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 50 వెల : 4 ఆదివారం 02 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# గురజాడ మాటలతో
## బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్

**రూ. 50,65,345 కోట్లతో**
**కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన**
**వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..**
**12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ**
**చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం**
**రైతుల కోసం మరో కొత్త పథకం**
**కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా**
**50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్**
**అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ**
**సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు**
**50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత**
**వరుసగా ఎనిమిదవసారి**
**బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:** వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు.

# దేశ అభివృద్ధి జర్నీలో
## ఇదొక మైలురాయి

**140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్**
**పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి**
**వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది**
**బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:** నిర్మలా సీతారా మన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు.

# ఇదో దివాళాకోరు బడ్జెట్
## బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:** బుల్లెట్ గాయా లకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జె ట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యా ఖ్యానించారు. అంతర్జాతీయంగా అని శ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభు త్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది‘ అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి.

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం
**రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:**వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం
## పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి1:**కేంద్ర బడ్జె ట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగి ం దని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీ స్తా మని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు.

# బిజెపితో సిఎం రేవంత్ చీకటి ఒప్పందం
## బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు

**తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు**
**బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కెటిఆర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి1:** జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయో జనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జె ట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్ష రాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండి పడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు.

**ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్**
## రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం



**హైదరాబాద్,ఫిబ్రవరి1:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవ కాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తర పున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 69 9 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు.

**మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు**
## త్రివేణి సంగంలో పుణ్యస్నానాలు



**ప్రయాగ్‌రాజ్ ,ఫిబ్రవరి1:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమే ళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ర ష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్, కామె రూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీ డన్, పోలాండ్, బొలీవియా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీ ప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిధువేనియా రాయబారి దయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలే దని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం**
## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రతిపాదనలపై సమీక్ష



**హైదరాబాద్,ఫిబ్రవరి1:** తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారం భమైంది. ఈ సమావేశం హైదరా బాద్ బంజా రాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది.

# కేంద్రం రైతు, పేద
## మధ్యతరగతి అనటానికి బడ్జెటే సాక్ష్యం

**: కేంద్ర మంత్రి బండిసంజయ్**



**హైదరాబాద్,ఫిబ్రవరి1:** కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాతమనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపా రులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యత రగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్ష పాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జె ట్- ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జె ట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హిత వుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎమ్మెల్సీ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్ష






**వరంగల్ జిల్లా ఫిబ్రవరి 1 2025 :** నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో పొలిటికల్ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ఫిబ్రవరి 3, 2025న వెలువడనున్నందున ఎన్నికల నిర్వహణకు పొలిటికల్ పార్టీల నాయకులు సహకరించాలి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 10 వరకు జరుగునని , ఫిబ్రవరి 11న స్క్రూటీని, ఫిబ్రవరి 13న ఉపసంహారణ ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగునని, ఎమ్మెల్సీ కౌంటింగ్ మార్చి 3న నల్గొండ లో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ అంతయు మార్చి 8 వరకు పూర్తి అవుతుందన్నారు.ఎన్నికల కమిషన్ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని మండలాల వారిగా మొత్తం పోలింగ్ స్టేషన్లు 13 కలవని, ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ మొత్తం ఓట్లు 2304 కి గాను పురుషులు 1443, స్త్రీలు 861 గా, ఇతరులు 10 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, ఎలక్షన్ డీటీ రంజిత్, పొలిటికల్ పార్టీల నేతలు బి.ఎస్.పి అనిల్ కుమార్, బిజెపి హరిశంకర్, టిడిపి కే శ్యామ్ వైఎస్ఆర్ సిపి ఎన్ రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు

### జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ లో భాగంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది.



**వరంగల్ జిల్లా ఫిబ్రవరి 1, 2025.** ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 317 గ్రామపంచాయతీలు 11 మండలాలు, 2754 వార్డులు, 2754 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, ఇట్టి 317 గ్రామపంచాయతీలకు జరగబోవుచున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో మొత్తం పురుషుల ఓట్లు 1,88,047 కు గాను స్త్రీల ఓట్లు 1,95,067 , ఇతరులు 10 ఉన్నారని, పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సమావేశములో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మాత్రమే సంబంధిత పథకాలకు అర్హులను ఎంపిక చేసి, సరైన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సప్లమెంటరీ ఓటర్ లిస్టు ప్రకారంగా ఫైనల్ ఓటర్ లిస్ట్ అనుసరించి మ్యాపింగ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమనికి జెడ్పి సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, హౌసింగ్ పీడీ గణపతి మరియు సంబంధిత సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ జిల్లా ఫిబ్రవరి 1, 2025.** ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలి కను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీలు కొనసాగు తాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**తిరుమల:** తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో శనివారం టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ముందుగా పరకామణి భవనాన్ని పరిశీలించిన ఆయన ?నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సిసి టివి నిఘా, భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బూందీపోటుకు చేరుకున్న చైర్మన్ బూందీ తయారీ, నెయ్యి టిన్ లు, పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోటు సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో పరిశుభ్రంగా భక్తిభావంతో ఉండాలని సూచించారు. పోటులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి పలువురు భక్తులతో మాట్లాడారు. లడ్డూ బరువును లడ్డూ కేంద్రంలో తూకం వేసి పరాశీలించారు. ఈ సందర్భంగా లడ్డూ కేంద్రంలో భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకుని ఆలయంలోని లడ్డూ పోటును పరిశీలించారు. అక్కడ లడ్డూ తయారు చేసే విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీ విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని ఇలాగే కొనసాగించాలని అధికారులకు సూచించారు.



## భద్రతా బాలగాల -మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు

**చత్తీస్గఢ్:** బీజాపూర్ జిల్లా గంగలూర్ పోలీస్ స్టేషన్ గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పశ్చిమ బస్తర్ డివిజన్‌కు చెందిన మావోయిస్టు పార్టీ సమావేశం అయ్యారానే సమాచారం తో కోబ్రా 202, 222 బలగాలు సర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా బాలగాలకు -మావోయిస్టు లకు ఈ రోజు ఉదయం నుండి ఎదురు కాల్పులు.ఈ ఘటనలో కొంతమంది మావోయిస్టులు చనిపోయినట్లు సమాచారం. ఎంత మంది, ఏ క్యాడర్ అని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మార్కండేయ మహర్షి జయంతి మహోత్సవ వేడుకలు



**వరంగల్ :** శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి మహోత్సవ వేడుకలు వరంగల్ లో ఘనంగా జరిగాయి. వరంగల్ కొత్తవాడ లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో మార్కండేయ జయంతి పురస్కరించుకొని స్వామి వారికి ఉదయము అభిషేకాలు ప్రత్యేక పూజలు మహా హెూమము జరిపి మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు.

## తెలంగాణలో పది స్థానాలకు ఉప ఎన్నిక రానుందా??

**హైదరాబాద్,ఫిబ్రవరి1:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసును నిన్న సుప్రీం కోర్టు విచారిస్తూ.. కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.అంటే ఇంకో వారం రోజుల్లో అసెంబ్లీ స్పీకర్ ఏదో ఒక నిర్ణయం తీసుకోక తప్పదు. పైగా ఇటీవల కేరళ హైకోర్టు కూడా పార్టీ ఫిరాయింపులపై స్పందిస్తూ.. పార్టీ మారాలనుకునే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని సూచించింది. ఇవన్నీ నిశితంగా గమనిస్తే.. తెలంగాణలో 10 స్థానాలకు ఉప ఎన్నిక రావడం ఖాయామన్న విషయం స్పష్టమవుతుంది.అంతే కాదు.. చాలా రోజుల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న పార్టీ కార్యకర్తలతో కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ప్రకంపనం సృష్టించాయి.అన్నీ గంభీరంగా, మౌనంగా చూస్తున్నా.. తాను కొడితే మామూలుగా ఉండదు అంటూ.. కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష పోరుకు సిద్ధమైనట్టు నిన్న



కేసీఆర్ హింట్ ఇచ్చారు. త్వరలో న్యాయస్థానాలు ఇచ్చే తీర్పుతో ఉప ఎన్నికలు రావడం పక్కా అని కేసీఆర్ భావిస్తున్నట్లు ఉన్నారు. ఇవి దృష్టిలో పెట్టుకొనే.. తాను త్వరలో ప్రజా క్షేత్రంలోకి వస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారని టాక్ నడుస్తుంది.కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకవేళ రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పేలా లేదు.గత కొన్ని రోజులగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు చూస్తే.. రేవంత్ సర్కార్‌కు గడ్డుకాలం నడుస్తుంది. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీశారు. అన్ని వర్గాల ప్రజల ధర్నాలు, నిరసనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. మొన్నటికి మొన్న కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో నిర్వహించిన పోల్‌లో కూడా కాంగ్రెస్ పాలన బాగాలేదు అని సుమారు 70% మంది ప్రజలు ఓటేశారు. భారతదేశ చరిత్రలో అధికారంలో వచ్చిన ఏడాది కాలంలోనే ఇంత ప్రజా వ్యతిరేకత సంపాదించుకున్న మొట్టమొదటి ప్రభుత్వం బహుశా ఇదేనేమో. ఇలాంటి తరుణంలో.. ఉప ఎన్నికలకు కనుక వస్తే రేవంత్ రెడ్డికి చుక్కలు కనిపించడం తథ్యం.అంతే కాదు.. ఫిబ్రవరి నెలాఖరులో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు కూడా నిన్న కేసీఆర్ ప్రకటించారు. ఈ సభను తన పార్టీ శ్రేణులను ఉప ఎన్నికల కోసం సమాయత్తం చేసేందుకు కేసీఆర్ ఉపయోగించుకోనున్నాడా అనేది వేచి చూడాలి.

### వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న వివిధ నిర్మాణ పనుల పురోగతి పరిశీలిస్తున్న కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని



**వరంగల్ :** వరంగల్ కాకతీయ మ్యూజికల్ గార్డెన్ (కే ఏం జీ)లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న వివిధ నిర్మాణ పనుల పురోగతి పరిశీలిస్తున్న కుడా వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే... ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి ఈ ఈ భీమ్ రావు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీసులకు అర్చరీ క్రీడలో పతకాల పంట



**వరంగల్ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ కమీషనరేట్ పోలీసులు అర్చరీ క్రీడలో రికార్డు సృష్టించారు. ఈ క్రీడలో వరంగల్ కమిషనరేట్ పోలీసులు ఏకంగా ఐదు పతకాలను సాధించారు. ఇందులో మూడు బంగారు పతకాలతో పాటు ఒక రజితం, ఒక కాంస్యం పతకాన్ని గెలుచుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ ఎస్.ఐ అనిల్ 50 మరియు 30 మీటర్లు, ఒలంపిక్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించగా, మరో ఎస్.ఐ రాజేందర్ ఒలంపిక్ విభాగంలో సిల్వర్ గెలుచుకోగా, కానిస్టేబుల్ రాహుల్ ఇదే విభాగంలో కాంస్యం పతకాన్ని గెలుచుకొని ఒకే విభాగంలో మూడు పతకాలను ఒకే విభాగం పోలీసులు గెలుచుకొని చరిత్ర సృష్టించారు.పతకాలను గెలిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందనలు తెలిపారు.

## మాదిగ జాతి అభ్యున్నతికీ పుల్లా ప్యామిలీస్ కృషి గొప్పది

### - ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్




**వరంగల్ :** మాదిగ జాతి అభ్యున్నతికి పుల్లా ప్యామిలిస్ కృషి గొప్పదని ప్రముఖ సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్ కొనియాడారు. శనివారం వర్సిటీ వద్ద గల భీమారం ఎస్సీకాలనీలో మాదిగ కుటుంబాలకు డప్పుల పంపిణీ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రిటైర్డు ఆడిషనల్ ఎస్పీ పుల్లా సంజీవరావులు హాజరై మాట్లాడారు. పుల్లా ఫ్యామిలిస్ ఆద్వర్యంలో చేస్తున్న డప్పుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో మాదిగ జాతిలో నూతన స్ఫూర్తిని నింపుతోందన్నారు. మాదిగలంతా అదే స్ఫూర్తితో వారి గ్రామాల్లో, ప్రాంతాల్లో ఉచిత డప్పుల పంపిణీ చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి 7న పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ లో న నిర్వహించే లక్ష డప్పులు..వెల గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఉద్యమ స్ఫూర్తితో మాదిగలంతా హైదరాబాద్ లో జరిగే సభకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డప్పుల కళాకారులు భీమారంలో డప్పులతో ర్యాలీ, ప్రదర్శనలు చేపట్టారు. మిట్టపల్లి సురేం దర్ పాటలు పాడి హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో సినీగేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రిటైర్డు అడిషనల్ ఎస్పీ పుల్లా సంజీవరావు, డాక్టర్ పుల్లా శ్రీనివాస్, డాక్టర్ సంగాల ఎప్రామ్ రాజ్, సంగాల సుధారాణి, పుల్లా కొమురయ్య, పుల్లా శోభన్ బాబు, మున్నురుకాపు సంఘం నేత తిరుపతి పటేల్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్టా భిక్షపతి, భీమారం డప్పు కళాకారుల సంఘం ప్రెసిడెంట్ సంగాల నాగరాజు, మొగిలి, శ్రీధర్, శ్రీనివాస్, రమేశ్, సుధాకర్, సన్నీ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ నూతన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం కు గుమ్మడి అభినందనలు



**వరంగల్ :**కాకతీయ విశ్వవిద్యాల యం నూతన రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వి. రామచంద్రం కు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ అనే మారుమూల ప్రాంతంలో పేద దళిత కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం కు రిజిస్ట్రార్ కావడం అభినందనీయమని గుమ్మడి నర్సయ్య అన్నారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న, రాష్ట్ర నాయకులు జగ్గన్న, కేయూ పరిశోధక విద్యార్థి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, రాష్ట్ర నాయకులు కావ్య, బాలు, అనూష, పృధ్విరాజ్, వంశీ, సంగీత పవన్ కళ్యాణ్, సంగీత, గణేష్, శ్రీజ, జ్యోతి, సాధన, మానస, సాత్విక, చందన తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ ఓసిపి 4 దగ్గర మట్టి రోడ్డు ద్వారా గోదావరికి వెళ్లే దారిగుండ టాక్టర్లు వెళ్లి గోదావరిలో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు




**ఫిబ్రవరి న్యూస్9 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** గోదావరి నదిలో వెళ్లి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా కూడా ఇష్టం వచ్చినట్లుగా టాక్టర్లను గోదావరి నదిలో దింపి లేబర్స్ ను పెట్టి టాక్టర్లలోడ్ చేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు స్థానిక రామగుండం ఎమ్మార్వో గారికి ఫోన్ చేసి విషయం అడగగా ఎమ్మార్వో ఓస్లీ అంతర్గాం నుండి మాత్రమే ఇసుక తీసుటకు పరిమిషన్ ఉంది తప్ప ఎక్కడ కూడా ఎలాంటి ఇసుక తవ్వకాలు కుపర్మిషన్ లేదని వారు వివరణ ఇవ్వడం జరిగింది ప్రభుత్వాన్ని నీబ్బందులను తుంగలో తొక్కి యదేచ్ఛగాపట్టపగలే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపైన చర్యలు తీసుకుంటామని వెంటనే అక్కడికి మా సిబ్బందిని పంపి ఆ పనులను నిలిపివేస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## స్వర్గీయ మాజీ మంత్రి మతంగి నర్సయ్య గారి జయంతులు వర్ధంతులు ప్రభుత్వమే లాంఛనంగా నిర్వహించాలని తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు తోట హరీష్ గౌడ్



**న్యూస్ నైన్ గోదావరిఖని స్టాప్ రిపోర్టర్** మాజీ మంత్రి మాతాంగి నరసయ్య గారి జయంతి పురస్కరించుకొని మాతంగి నరసయ్య గారి వారితో ఉన్న అనుబంధాన్ని, గొప్పతనాన్ని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ స్వర్గీయ మాతంగి నరసయ్య గారు ఈ ప్రాంతంలొ మేడారం నియోజకవర్గం నుండి మొదటి దళిత నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ ఈ ప్రాంతం నుండి మొదటగా వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మరియు కార్మిక శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి వారు ఎనలేని సేవలు అందించడంమే కాక అఖిలభారత గుడిసెల సంఘం సంస్థను స్థాపించి అనేక మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయించిన ఘనత స్వర్గీయ మాత నరసయ్య కి దక్కుతుందని, ఈ ప్రాంతంలో అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అనేక మందికి రాజకీయ ఓనమాలు నేర్పించిన నాయకులు అని కొనియాడుతూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి ఆనాడు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా ఒక గుర్తింపు వచ్చినది అంటే స్వర్గీయ మాతంగి నర్సయ్య హయంలోనేనని తెలియజేశారు. అంతేకాకుండా ఎస్సీ మాదిగ ఉపకలాల హక్కుల కొరకై అరుంధతి సంస్థ ద్వారా అనేక పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరిగినదని దళితుల హక్కుల కొరకై ఎప్పుడు పరితపిస్తూ ప్రజాపక్షపాతిగా పేరు ప్రఖ్యాతలు గడిచిన ప్రజాసేవలకు అహర్నిశలు పాటుపడిన ప్రజా నాయకుడు స్వర్గీయ మాతంగి నరసయ్య గారు అని ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించినటువంటి అలాంటి నాయకున్ని నేటి తరంవారికి తెలియాల్సి ఉంది అని ఒక ప్రకటనలో తెలియజేశారు.



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ డి.వేణు

**మంథని /పెద్దపల్లి ,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి-01(న్యూస్ 9):** జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు 33 పరీక్ష కేంద్రాలలో జరిగే విధంగా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను




ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన , జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఆర్టిసి, విద్యుత్, పంచాయతీ, మునిసిపల్, పోస్టల్, ట్రెజరీ, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేతన జీవులకు భారీ ఊరట

### 12 లక్షల వరకు పన్ను మినహాయింపు

### కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు

### బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నువిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది. గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16-20 లక్షలు, రూ.20-24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15-24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ది చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది.

# ఫిబ్రవరి 4న విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి -01( న్యూస్ 9):** సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ ఫిబ్రవరి 04 న నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , విద్యా నిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# 40 గంటలు ఉత్కంఠాకు తెర గజ ఈతగాడి ద్వారా రాకేష్ మృతి దేహం వెలికితీత

**నర్సాపూర్ నియోజకవర్గ ఫిబ్రవరి 1 న్యూస్9 తెలుగు దినపత్రిక** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ కేంద్రంలో రాయరావు చెరువులొ గల్లంతైన నూనె రాకేష్ మృతదేహం ఎట్టకేలకు లభ్యం అయ్యింది. గురువారం వారం రాత్రి 11 గంటల సమయంలో భార్య కాపురానికి రాలేదని మనస్తాపానికి గురైన నూనె రాకేష్ అనే యువకుడు చెరువులోకి దూకాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని రామరావు చెరువులో జరిగింది. ఇట్టి విషయాన్నీ ప్రత్యక్ష సాక్షి అయిన తమ్ముడు సాయికుమార్ విలేకరులకు వివరాలు అందించారు.



సాయి కుమార్ మాట్లాడుతూ తన అన్న నూనె రాకేష్ తన కండ్ల ముందే చెరువులోకి దూకాడని చెప్పాడు. తాను కూడ వెంటనె చెరువులోకి దూకినట్లు తెలిపాడు అప్పటికే మునిగి పోయిన తన అన్న నీళ్లలో లోతుకు వెల్లి పోయాడని తెలిపాడు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న సేఫ్టీ అండ్ ఎమర్జెన్సీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. రాకేష్ ఆచూకీ లభించక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. 38 గంటలు అవుతున్న రాకేష్ ఆచూకీ తెలువక పోవడంతో స్పందించిన మాజి మున్సిపల్ ఛైర్మెన్ అశోక్ గౌడ్ శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యుల తొ మాట్లాడి గజ ఈత గాళ్లను పిలిపించారు. గజ ఈతగాడు వచ్చిన రెండు గంటల లోపే రాకేష్ మృతదేహాం లభ్యం అయింది. రాకేష్ మృత దేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# ఫిబ్రవరి 7, న చలో హైదరాబాద్

### మండల ఇంచార్జ్ నల్లోల్ల మొగులయ్య



**హత్నూర మండలం ఫిబ్రవరి 1 న్యూస్9 తెలుగు దినపత్రిక** ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాదులో జరిగే వేల గొంతుల లక్ష డప్పుల మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయుటకై ఈరోజు హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గందగళ్ళ ప్రసాద్ మాదిగ హాజరయ్యి ఈ విధంగా మాట్లాడారు ఈ మహా ప్రదర్శన ర్యాలీ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ వరకు కొనసాగుతుందని అన్నారు ప్రతి మాదిగ బిడ్డ సంకన డప్పు వేసుకొని వేల సంఖ్యలో బయలుదేరాలని పిలుపునిచ్చారు ప్రపంచమే మాదిగల వైపు చూసేలా విధంగా మన డప్పు మన ఆట మన పాట మన సంస్కృతిని ప్రపంచానికి తెలిసే విధంగా ప్రపంచ చరిత్రలో మేము మాదిగలము అనే విధంగా మన ప్రదర్శన ఉండాలని అన్నారు ప్రదర్శన ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కనువిప్పు కలిగే విధంగా మాదిగల డప్పులు మారుమోగాలని అన్నారు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం వేల గొంతుల నినాదం ఏకమవ్వాలి అన్నారు అప్పుడే రేవంత్ రెడ్డి సర్కార్ దిగివచ్చి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తది అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు గంధగళ్ళ వీరయ్య మాదిగ చిలక్ షెడ్ మండల ఇంచార్జ్ ఆశనోల్ల దుర్గ దాస్ మాదిగ చిలప్ చెడ్ ఎల్లయ్య మాదిగ నవీన్ మాదిగ కృష్ణ నాగేష్ శంకర్ రవి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- తుది ఓటరు జాబితా తయారు చేయాలి
- సామాజిక మీడియాలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలి
- ఈ నెల 3 నుంచి నామినేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- వీసీలో పాల్గొన్న సిద్దిపేట కలెక్టర్, ఇతర అధికారులు

**సిద్దిపేట :** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సిద్దిపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ మను చౌదరి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీసీలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డిం గులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఈ నెల 3 నుంచి ఈ నెల 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఈ నెల 11న స్క్రూట్ ని, ఈ నెల 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఈ నెల 27న పోలింగ్ జరుగుతు oదని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు







సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెం టనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియా లలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబం ధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసీసీ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్ టీ, వీవిటీ మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి వెయ్యి దాటని చోట కామ న్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్ లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవో సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహా కుంభమేళాలో 77 దేశాల దౌత్యవేత్తల బృందం సందడి..




**ప్రయాగ్‌రాజ్ :**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్ జరుగుతున్న మహాకుంభమేళా 77 దేశాల చెందిన 118 మంది రాయబారులు, దౌత్య వేత్తల బృందం సందడి చేసింది. వారిలో వివిధ దేశాల రాయబార కార్యాలయాల చీఫ్‌లు, వారి సతీమణులు, దౌత్యవేత్తలు ఉన్నారు. వారంతా త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఒక్కచోట చేరి ఫొటోలకు ఫోజులిచ్చారు. అందుకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..కాగా ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి మహాకుంభమేళా కొనసాగుతున్నది. ఫిబ్రవరి 26న ఈ కుంభమేళా ముగియనుంది. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే
ఈ మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. రోజుకు సమారుగా కోటి మంది భక్తులు కుంభమేళాలో పాల్గొంటున్నారు. సజావుగా సాగుతున్న కుంభమేళాలో గత బుధవారం ఒక అపశృతి చోటుచేసుకుంది. తొక్కిసలాట జరిగి 40 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 60 మందికిపైగా గాయపడ్డారు.

# మూడేళ్లలో అన్ని జిల్లా ఆసుపత్రుల్లో.. డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో క్యాన్సర్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించింది. రాబోయే మూడేళ్లలో అన్ని జిల్లా ఆసుపత్రులలో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 2025-26లో 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు.కాగా, కేంద్ర బడ్జెట్‌లో 36 రకాల ఔషధాలపై వంద శాతం పన్ను మినహాయింపునిచ్చారు. దాంతో రోగులపై ఆర్థిక భారం తగ్గనున్నది. అత్యవసరమైన చికిత్సల ఖర్చును తగ్గించే లక్ష్యంతో 36 రకాల ఔషధాలపై వంద శాతం కస్టమ్ డ్యూటీ మినహాయింపును ఇస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ కస్టమ్ డ్యూటీ మినహాయింపుతో క్యాన్సర్ రోగులకు అధిక ప్రయోజనం కలుగుతుందని అన్నారు.మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా ప్రభుత్వం మూడు రకాల క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీని రద్దు చేసింది.
జీఎస్టీ రద్దయిన ఔషధాల్లో ఉన్నాయి. తాజాగా 36 రకాల ఔషధాలపై వంద శాతం కస్టమ్ డ్యూటీ మినహాయింపుతోపాటు మరో ఆరు రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలపై రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ తెలిపారు. వీటిలో క్యాన్సర్ వ్యాధి చికిత్సకు వినియోగించే ఔషధాలు, అరుదైన వ్యా ధు ల కు అవసరమయ్యే ఔషధాలు, తీవ్ర అనారోగ్యాలకు సంబంధించిన ఔషధాలు ఉన్నాయని చెప్పారు.

# గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీన బడ్జెట్ : గౌరవ్ గొగోయ్




**న్యూఢిల్లీ:**పార్లమెంటు ఇవాళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నిం చారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరు కుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని,
అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రైల్లో టీటీఈ లంచావతారం.. వీడియో తీస్తున్న ప్రయాణికుడికి వార్నింగ్



**హైదరాబాద్ :**ఇండియన్ రైల్వేస్ చెందిన ఓ రైల్లో ఆ రైల్లోని ట్రెయిన్ టికెట్ ఎగ్జామినర్ ప్రయాణికుడికి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియా వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఓ టీటీఈ ప్రయాణికుల నుంచి లంచాలు తీసుకుంటూ కనిపిస్తున్నాడు. కావాల్సిన చోట సీటు, బెర్తు ఇస్తానంటూ అతను పలువురు ప్రయాణికుల నుంచి లంచాలు వసూలు చేస్తుండగా ఓ ప్రయాణికుడు వీడియో తీశాడు.అయితే తాను లంచాలు తీసుకుంటుండగా పైబెర్తులో ఉన్న ఓ ప్రయాణికుడు వీడియో తీస్తుండటాన్ని టీటీఈ గమనించాడు. వెంటనే 'విధి నిర్వహణలో ఉన్న టీటీఈని వీడియో తీస్తావా..?' అని నిలదీశాడు. 'డ్యూటీలో ఉన్న టీటీఈని వీడియో తీస్తే ఏడేళ్ల జైలుశిక్ష పడుతుంది తెలుసా..?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దాంతో 'ఆ రూల్ ఎక్కడుందో చూపించు..' అని ప్రయాణికుడు నిలదీయడం, 'చూపిస్తా.. చూపిస్తా..' అని టీటీఈ ఆగ్రహంతో చెప్పడం ఆ వీడియోలో కనిపిస్తోంది.అయితే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. డ్యూటీలో ఉన్న టీటీఈని వీడియో తీస్తే నిజంగానే ఏడేళ్ల జైలుశిక్ష పడుతుందా..? అనే విషయంలో చర్చ జరుగుతోంది. చట్టంలో అలాంటిదేమీ లేదని కొందరు నెటిజన్‌లు మండిపడుతున్నారు. లంచం తీసుకుంటూ కెమెరాకు చిక్కడంతో ఫ్రస్ట్రేషన్‌లో టీటీఈ అలా మాట్లాడి ఉంటాడని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా టీటీఈ, ప్రయాణికుడికి మధ్య జరిగిన వాగ్వాదానికి సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఎనిమిది మంది మావోయిస్టులు హతం



**ఛత్తీస్‌గఢ్:**ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగులూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. మావో యిస్టుల గురించి పక్కా సమాచారం అందుకున్న భద్రతా బలగాలు గంగులూర్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో పోలీసులు, నక్సల్స్‌కు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ప్రస్తుతం ఇంకా మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉన్నది. ఇటీవల కాలంలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగులుతున్నది.

# కొత్త ఉడాన్ పథకం.. 4 కోట్ల మందికి విమాన ప్రయాణం.. ఫలితానిచ్చేనా..?



**న్యూఢిల్లీ:**తాజా బడ్జెట్‌లో కేంద్ర మంత్రి నిర్మల కొత్త ఉడాన్ పథకం ప్రకటించారు. మరో 120 రూట్లలో విమాన ప్రయాణాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. వచ్చే 10 ఏళ్లలో 4 కోట్ల మందికి విమాన ప్రయాణం సౌకర్యం కల్పిం చడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బీహార్‌లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు ఏర్పా టుచే యనున్నట్లు ప్రకటించారు.ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా విమానమె ఎక్కాలనుకుంటారు. ఆకాశ మార్గాన విహరించాలని కోరుకుంటారు. అయితే ఈ సంకల్పంతో ప్రారంభించిందే ఉడాన్ పథకం. 2016లోనే ఈ పథకాన్ని ప్రారంభించింది కేంద్రం. ఆర్భాటంతో ప్రారంభించిన ఈ పథకం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఉడాన్ పథకం అమలు.. ఆశించిన స్థాయిలో లేదంటూ కేంద్ర ప్రభుత్వానికి కాగ్ అక్షింతలేసింది కూడా. ఈ మేరకు గతేడాది ఓ నివేదిక విడుదల చేసింది. ఈ పథకం కింద అనుకున్న లక్ష్యం ప్రకారం సగం కంటే ఎక్కువ మార్గాలలో కూడా విమాన సర్వీసులు నడిపించలేకపోయారని తప్పుబట్టింది.774 రూట్లలో విమాన సర్వీసులు నడిపించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ అందులో 48 శాతం రూట్లలో (371 రూట్లలో) మాత్రమే విమాన సేవలు అందించగలిగారని, 52 శాతం రూట్లలో (403 మార్గాలలో) విమాన సేవలు అందించలేకపోయినట్టు కాగ్ (కంట్రోలర్ ఆడిటర్ జనరల్) తన నివేదికలో పేర్కొంది. విమానాల్లో ప్రయాణించేవారి సంఖ్య 10రెట్లు పెరిగినా, ఆ స్థాయిలో విమాన సేవలు మాత్రం పెరగలేదని మొట్టికాయలేసింది. ప్రజల నుంచి ఈ పథకానికి సానుకూలంగా స్పందన వచ్చినప్పటికీ లక్ష్యాలను సాధించటంలో విఫలమయ్యారన్నది. ఈ పథకం మెరుగుపర్చడానికి, మరిన్ని విమాన సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కాగ్ ఈ సందర్భంగా 16 సిఫార్సులను కూడా చేసింది. సామాన్యులకు తక్కువ చార్జీకే సురక్షిత, వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి తెచ్చిన ఉడాన్ స్కీం మంచిదే అయినా.. దీని అమలు తీరును మెరుగు పర్చాలని కేంద్రానికి కాగ్ హితవు తెలిపింది. ఈ నేపథ్యంతో ఇప్పుడు మరోసారి బడ్జెట్‌లో ఉడాన్ ప్రస్తావన తెచ్చింది కేంద్రం. ఇదైనా ఫలితాన్నిస్తుందో లేదో చూడాలి.

# మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ నవీన్ చావ్లా కన్నుమూత




**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నవీన్ చావ్లా శనివారం కన్నుమూశారు. ఆయన వయస్సు 79 ఏళ్లు. మెదడుకు శస్త్రచికిత్స కోసం ఢిల్లీలోని ఆపోలో ఆసుపత్రిలో అడ్మిట్ అయిన చావ్లా అక్కడ మరణించారు. మరో మాజీ సీఈసీ ఎస్‌వై ఖురైషి సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలిపారు. 2005 నుంచి 2009 వరకు ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా, ఆ తర్వాత 2009 ఏప్రిల్ నుంచి 2010 జూలై వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా నవీన్ చావ్లా పనిచేశారు.కాగా, ఎన్నికల సంఘంలో ఉన్నప్పుడు నవీన్ చావ్లాను పలు వివాదాలు చుట్టుముట్టాయి. నాడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఆయన పక్షపాత వైఖరితో వ్యవహరించినట్లు ఆరోపించింది. 2006లో లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఎల్‌కే అద్వానీ, 204 మంది ఎంపీలు చావ్లాను ఎన్నికల కమిషనర్‌గా తొలగించాలని కోరుతూ అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంకు ఒక పిటిషన్ సమర్పించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టును కూడా బీజేపీ ఆశ్రయించింది.మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో 2009లో ఎన్నికల కమిషనర్‌గా ఉన్న చావ్లాను తొలగించాలని నాటి సీఈసీ గోపాలస్వామి ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా నవీన్ చావ్లాను సీఈసీగా ప్రమోట్ చేసింది. అనంతరం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కోసం సంబంధిత చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సిఫార్సు చేశారు. అలాగే థర్డ్ జండర్‌ను 'ఇతరుల' కేటగిరీలో ఓటర్లుగా నమోదు కోసం అనుమతించాలని ఒత్తిడి తెచ్చారు.కాగా, 1945 జూలై 30న జన్మించిన నవీన్ చావ్లా, హిమాచల్ ప్రదేశ్‌లోని సనావర్‌లో ఉన్న ది లారెన్స్ స్కూల్‌లో పాఠశాల విద్య, ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసించారు. సివిల్ సర్వీస్ కెరీర్‌లో అనేక బాధ్యతలు నిర్వర్తించారు. అప్పుడప్పుడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆయన పని చేసినప్పటికీ ఉద్యోగ జీవితం ఎక్కువగా ఢిల్లీలోనే కొనసాగింది. ఈసీగా నియామకం ముందు కేంద్ర కార్యదర్శిగా ఉన్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలను ఆయన పర్యవేక్షించారు. మదర్ థెరిసా జీవిత కూడా ఆయన రాశారు.

# ట్విట్టర్‌కు టిక్ టాక్‌కు తేడా తెలియని సీఎం రేవంత్ రెడ్డి

### : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి




**హైదరాబాద్ :** ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని వాడు, పాలించడం చేతగాక ఫాల్తూ మాటలు, పాగల్ మాటలు మాట్లాడుతూ, అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఆఫిషియల్ ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్టు పెట్టి తెలంగాణ ప్రజల చేత తన్నించుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పెట్టిన పోల్ సర్వేలో కేసీఆర్‌కు 70 శాతం, నీకు 30 శాతం ఓట్లు వచ్చాయి. దీంతో రేవంత్ రెడ్డి మైండ్ బ్లాక్ అయింది. నిన్న షాద్‌నగర్ మీటింగ్‌లో ఫ్రస్టేషన్‌తో ఊగిపోతూ ఎప్పటిలాగే ఆ కంపునోరుతో అవే అబద్దాలు, అవే సంస్కారం లేని మాటలు, అదే బూతులు మాట్లాడిండు. అందుకే ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి అని పిలవకుండా బూతుల రేవంత్ రెడ్డి అంటున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు.నేను మాట తప్పే, మడమ తిప్పే రకం కాదు అన్నవు రేవంత్ రెడ్డి.. మరి రుణమాఫీ డిసెంబర్ 9 నాడే చేస్తా అన్నదేవడు..? తర్వాత తెలంగాణలో ఉన్న దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోపు చేస్తా అన్నదేవడు..? తర్వాత మళ్లీ దసరా లోపు అన్నదేవడు..? రేవంత్ రెడ్డి పూర్తి అయ్యిందా? రుణమాఫీ నేటికి 4 విడుతలుగా వేసినా కూడా మీ లెక్కల ప్రకారం ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మా లెక్కల ప్రకారం ఇంకా 30 లక్షల మందికి కాలేదు. ఇది మాట తప్పుడు కాదా..? అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అందుకే నిన్ను ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు కోతల రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.నీ నోటితోనే అన్నావు కేసీఆర్ రెండు పర్యాయాలు కలిపి రూ. 29000 కోట్ల రుణమాఫీ చేసిండు అని. మీరే ఒప్పుకున్నారు మేము రూ. 21000 కోట్లు చేసినం అని. మీకంటే కేసీఆర్ రూ. 8000 కోట్లు ఎక్కువ చేసినట్టే కదా! మరి నిన్నేం మాట్లాడినావు..? అది నోరా..? మోరా..? రేవంత్ రెడ్డి. రైతుబంధు కింద రూ. 10,000 ఇచ్చి చేతులు దులుపుకున్నదేవడు..?తర్వాత వానాకాలం పంటకు ఎగ్గొట్టి, తర్వాత యాసంగి పంటకు సంక్రాంతికి ఇస్తానన్నదేవడు..? ఇచ్చినావ రేవంత్ రెడ్డి..? తర్వాత మాట మార్చి జనవరి 26న టిక్.. టిక్ అన్నదేవడు? వినిపించిందా టిక్ టిక్? ఇప్పుడు మళ్లీ 31 అంటున్నదేవడు..?ఇది మాట తప్పుడు కాదా..? ప్రజా పాలన అని ప్రతిరోజు ప్రజలను స్వయంగా కలుస్తా అన్నదేవడు..? కలుస్తున్నవా..? ఈ 14 నెలలల్లో ఒకే ఒక్క రోజు ఒక గంట కలిస్తివి. ఇది మాట తప్పడం కాదా..? అని రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి నిలదీశారు.అన్ని శాఖలు ఒకే దగ్గర ఉండేటట్టు సువిశాలమైన అంబేద్కర్ సచివాలయం కేసీఆర్ కడితే దాన్ని కాదని నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి లేకపోతే పోలీసుల అధీనంలో ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పాలన సాగిస్తూ.. మంత్రులను, అధికారులను నీ చుట్టూ తిప్పుకుంటున్న అహంకారివి నువ్వు కాదా..? రైతు బాంధవుడైన కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఏమాత్రం లేదు. కేసీఆర్ కాలిగోటికి కూడా నువ్వు సరిపోవు. కేసీఆర్ కొడితే దెబ్బ ఎట్లుంటదో నీకు తెలవదా రేవంత్ రెడ్డి. నీ కొడంగల్ గడ్డమీదకి వచ్చి నిన్ను మట్టిగరిపించినం. అక్కడ కొట్టిన దెబ్బకు వచ్చి మల్కాజిగిరిలో పడ్డవు. యావత్ తెలంగాణ ప్రజలు నిన్ను ఓటుతో మళ్లీ కొడుతరు. నిన్ను నీ కాంగ్రెస్ పార్టీని గంగలో పడేస్తరు. ఇప్పటికైనా కేసీఆర్ మీద నోరు పారేసుకోవడం మానేసి పాలనపై దృష్టి హెచ్చరించారు.

# ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం

### : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**అమరావతి :** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మీనమేషాలు లెక్క పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏపీ మాజీ మంత్రి, వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు.త్వరలోనే వైఎస్ జగన్ ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై ఉండాలని అన్నారు.

# ఈ ఏడాది ఎన్నికల ఎఫెక్ట్ : బడ్జెట్లో బిహారుకే పెద్దపీట

**బిహార్ :**కేంద్ర ప్రభుత్వం బిహార్ రాష్ట్రంపై వరాల జల్లు కురిపించింది. ఈ ఏడాది చివరిలో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రానికి ఎక్కువ ప్రాజెక్టులు కేటాయి ంచింది.కేంద్ర ప్రభుత్వం బిహార్ రాష్ట్రంపై వరాల జల్లు కురిపించింది. ఈ ఏడాది చివరిలో జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ రాష్ట్రానికి ఎక్కువ ప్రాజెక్టులు కేటాయించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పదే పదే బిహార్ రాష్ట్రం పేరు ప్రస్తావించారు. ఆ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతం మిథిలాంచల్ కోసం భారీ ప్యాకేజీ ప్రకటించారు.ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి కొలువుదీరడానికి దోహదపడిన బిహార్ కు కేంద్ర ఆర్థిక బడ్జెట్ లో పెద్దపీట వేశారు. ప్రతి పద్దులోనూ ఆ రాష్ట్రానికి ప్రత్యేక స్థానం కేటాయించారు. ముఖ్యంగా వెనకబడిన ప్రాంతం మిథిలాంచల్ అభివృద్ధికి దోహదపడేలా 50 వేల హెక్టార్లలో వెస్టర్న్ కోసి కెనాల్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా దేశంలో ఎన్నో ఐఐటీలు ఉండగా, పట్నా ఐఐటీని విస్తరిస్తామని ప్రత్యేకంగా వెల్లడించడం గమనార్హం.పదేళ్లలో 4 కోట్ల మందికి



విమాన సేవలు అందుబాటులోకి తెచ్చేలా లక్ష్యం పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం ఆ విషయంలోనూ బిహార్ కే ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. ఆ రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా బిహార్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూరుషిప్ అండ్ మేనేజ్మెంట్ దర్దు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కార్యకలాపాలకు మరింత మద్దతు ఇస్తామన్నారు.ముఖ్యంగా బిహార్లో మఖానా బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. మఖానా వ్యాపారం కోసం రైతుల సౌకర్యార్థం ఈ బోర్డు పనిచేయనుంది. బిహార్ లో ఏర్పాటు చేయనున్న మఖానా బోర్డు ద్వారా ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయని చెప్పారు. రైతులకు శిక్షణ ఇవ్వడంతోపాటు వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా చేస్తామని ఆర్థిక మంత్రి ప్రకటించారు.ఇలా బిహార్ లో రైతులు, మధ్యతరగతి జనానికి మేలు జరిగేలా అనేక వరాలు ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి. అయితే దేశంలో 28 రాష్ట్రాలు ఉండగా, ఎన్నికలను దృష్టి పెట్టుకుని కేవలం ఒక్క రాష్ట్రానికే ఎక్కువ మేలు జరిగేలా బడ్జెట్ లో కేటాయింపులు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిహార్లో ఎన్డీఏ కూటమి మెజార్టీ సీట్లు దక్కించుకుంది. మొత్తం 40 స్థానాలకు 30 స్థానాలను ఎన్డీఏ కూటమి గెలుచుకుంది. బీజేపీకి 12 సీట్లు, జేడీయూకి 12 సీట్లు, ఎల్జేపీకి 5 సీట్లు దక్కాయి. ఈ ఊపుతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ జెండా ఎగరేయాలనే ఉద్దేశంతో చేశారంటున్నారు.

# బడ్జెట్‌లో ఏపీకి నిధుల కేటాయింపుపై కేంద్ర మంత్రుల స్పందన ఇదే



**అమరావతి :** కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన కేటాయింపులపై ఏపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు స్పందించారు. శనివారం పార్లమెంట్‌లో బడ్జెట్ అనంతరం ఏపీకి దక్కిన నిధులపై కేంద్ర విమానాయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు , కేంద్ర మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్ ఢిల్లీలో మీడియా సమావేశంలో వివరించారు.కేంద్రంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభావం బడ్జెట్‌పై ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్‌ను గడువును 2028 వరకు పొడగించడం అభినందనీయమన్నారు. ఉడాన్ స్కీంలో రాష్ట్రానికి మేలు జరుగనుందని వివరించారు. సివిల్ ఏవియోషన్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అన్నారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో మేలు జరుగనుందని తెలిపారు.కేంద్ర బడ్జెట్‌లో సింహభాగం ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందని, పోలవరం, రాజధాని అమరావతికి నిధులు కేటాయించారని తెలిపారు . ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పూర్తిగా అవగాహన చేసుకుని రాష్ట్రానికి మరిన్ని నిధుల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీలు ఉమ్మడిగా పనిచేస్తామని అన్నారు. ఇప్పటికే పోలవరానికి నిధులు, అమరావతికి రూ.15 వేల కోట్లు, హడ్కో నుంచి మరో రూ.16 వేల కోట్లు , విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చారని గుర్తు చేశారు.

# అద్భుతమైన దృశ్యాలు..

## భూమి ఈ విధంగా తిరుగుతుంది చూశారా?



**హైదరాబాద్ :**భూమి తన చుట్టూ తాను గంటకు 1,666 కిలోమీటర్ల వేగంతో తిరిగితే.. సూర్యుడి చుట్టూ గంటకు 1,07,280 కిలోమీటర్ల వేగంతో తిరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.భూమి తన చుట్టూ తాను తిరుగుతూ.. సూర్యుని చుట్టూ తిరుగుతుంది అనే విషయం దాదాపు అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో భూమి తన చుట్టూ తాను తిరగడానికి సుమారు 24 గంటల సమయం పడితే.. సూర్యుని చుట్టూ తిరిగిరావడానికి దాదాపు 365 రోజులు పడుతుంది. ఈ క్రమంలో... ఈ భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.అవును... భూమి తన చుట్టూ తాను గంటకు 1,666 కిలోమీటర్ల వేగంతో తిరిగితే.. సూర్యుడి చుట్టూ గంటకు 1,07,280 కిలోమీటర్ల వేగంతో తిరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ సమయంలో అంత వేగంతో తిరుగుతున్న వేళ.. ఈ భూభ్రమణానికి సంబంధించిన దృశ్యాలు తాజాగా సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ఇప్పుడు అవి వైరల్ గా మారాయి.వివరాల్లోకి వెళ్తే... తాజాగా భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్ చుక్.. లడ్డాఖ్ లో భూభ్రమణానికి సంబంధించిన దృశ్యాలను టైంలాప్స్ లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్ – ఇన్ ఛార్జ్ గా పనిచేస్తున్న అంగ్ చుక్.. 24 గంటల పాటు టైంలాప్స్ ను ఉపయోగించి ఈ దృశ్యాలు చిత్రీకరించారు!ఈ సమయంలో.. మొత్తం 24 గంటలకు సంబంధించిన వీడియో మొత్తాన్ని ఒక నిమిషం నిడివిగల వీడియోగా క్రోడీకరించారు. ఈ వీడియోలో భూమి ఎలా భ్రమిస్తుందనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. పగలు, రాత్రి, వెలుగు, చీకటి వీలైనంత స్పష్టంగా కనిపిస్తున్నాయి!ఈ సందర్భంగా స్పందించిన భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్ చుక్.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. ఈ సమయంలో వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ప్రధానంగా... భూభ్రమణం గురించి విద్యార్థులు సులువుగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు ఓ అభ్యర్థన వచ్చిందని అన్నారు.ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో... లడ్డాఖ్ లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండ టంవల్ల ఈ వీడియో చిత్రీకరణ సమయంలో పలుమార్లు బ్యాటరీ వైఫ ల్యాలు జరిగాయని.. టైమర్ పనిచేయకపోవడం వంటి ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. అయినప్పటికీ ఎలాగైనా ఈ వీడియోను రూపొందించాలనే పూర్తిచేసినట్లు వెల్లడించారు.

# సొంతగూటికి సీతా సోరెన్.. పార్టీమార్పుపై ఏమన్నారంటే?



**రాంచీ:** జారండ్ సీఎం హేమంత్ సోరెన్ వదిన, బీజేపీ మహిళా నేత సీతా సోరెన్ తిరిగి సొంతగూటికి చేరనున్నారు. మంగళవారం ఆమె జేఎంఎంలో చేరుతారంటూ జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఈ నెల 2న పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆమె బీజేపీని వీడి జేఎంఎం తీర్థం పుచ్చుకుంటారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు సీతా సోరెన్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో దుమ్కా నుంచి పోటీచేసిన ఆమె ఓటమి చవిచూశారు.కాగా, పార్టీ మార్పు ప్రచారంపై మీడియా ఆమెను సంప్రదించగా.. తాను ఈ నెల 2న దుమ్కా వెళ్తున్నానని, కాలమే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతుందని తెలిపారు. చర్చించే వాళ్లను చర్చించనివ్వండి అంటూ తాను సర్వతి పూజ కోసం అక్కడి వెళ్తున్నాని చెప్పారు. బీజేపీ నుంచి దుమ్కా లోక్‌సభ అభ్యర్థిగా పోటీచేసిన ఆమె జేఎంఎంకు చెందిన నళిన్ సోరెన్ చేతిలో ఓడిపారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆమె ఓటమి చవిచూశారు. ఆ ఎన్నికల్లో జంతారా నుంచి బరిలోకి దిగిన ఆమెను కాంగ్రెస్ అభ్యర్థి ఇర్ఫాన్ అన్సారీ 43,676 ఓట్ల భారీ మెజారిటీతో ఓడించారు.

# పల్లి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి : నిరంజన్ రెడ్డి



**జోగులాంబ గద్వాల :** రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయలేదని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రపతి భవన్ లో ఆమె పెళ్లి.. స్పెషల్ పర్మిషన్

**న్యూఢిల్లీ:**ఇంతకూ పెళ్లి కుమార్తె ఎవరు? ఎందుకని ఆమె పెళ్లికి రాష్ట్రపతి భవన్ వేదికగా మారటానికి కారణమేంటి? అన్న వివరాల్లోకి వెళితే..

అవును.. ఆమె పెళ్లి కోసం దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి అధికార నివాసం.. రాష్ట్రపతి భవన్ వేదికగా మారింది. ఇందు కోసం ప్రత్యేక అనుమతులు జారీ చేశారు. ఇంతకూ పెళ్లి కుమార్తె ఎవరు? ఎందుకని ఆమె పెళ్లికి రాష్ట్రపతి భవన్ వేదికగా మారటానికి కారణమేంటి? అన్న వివరాల్లోకి వెళితే..రాష్ట్రపతి భవనంలో పీఎస్ వోగా సేవలు అందిస్తున్న సీఆర్ పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా పెళ్లి జరగనుంది. ఆమె పెళ్లి కోసం రాష్ట్రపతి భవన్ లోని మదర్ థెరెసా క్రౌన్ కాంప్లెక్స్ లో వివాహ వేడుకను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేకంగా అనుమతులు మంజూరు చేశారు. ఇంతకూ పెళ్లి కుమారుడు ఎవరంటే.. సీఆర్ పీఎఫ్ విభాగంలోనే పని చేసే ఉన్నతాధికారి కావటం విశేషం.ఆసక్తికరమైన అంశం ఏమంటే.. అత్యంత



గౌరవప్రదమైన రాష్ట్రపతి భవన్ వేదికగా ఒక అధికారి వివాహం జరగటం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. ఈ పెళ్లిని పలువురు చారిత్రత్మాకంగా అభివర్ణిస్తున్నారు. ఈ పెళ్లికి పలువురు ప్రముఖులు హాజరువుతున్నారు. అదే సమయంలో పెళ్లికి హాజరయ్యే ఇరు వర్గాలకు సంబంధించిన వారికి సంబంధించిన లాంఛనాలు పూర్తి అయినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రపతి భవన్ లో ప్రవేశానికి ప్రత్యేక అనుమతులతో పాటు. దాదాపు నెలకు ముందే అన్నీ అనుమతులు పొంది ఉండాల్సి ఉంటుంది.జమ్మూకశ్మీర్ లో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ గా సేవలు అందిస్తున్న అవనీశ్ కుమార్ తో పూనమ్ గుప్తా వివాహం ఫిబ్రవరి 12న పెళ్లి జరగనుంది. మధ్యప్రదేశ్ కు చెందిన పూనమ్ గుప్తా.. 2019 లో యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 81వ ర్యాంక్ సాధించారు. ఆ తర్వాత సీఆర్ పీఎఫ్ లో అసిస్టెంట్ కమాండెంట్ గా పోస్టింగ్ లభించింది. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన కవాతులో సీఆర్ పీఎఫ్ మహిళా దళానికి పూనమ్ సారథ్యం వహించారు. పూనమ్ తల్లిదండ్రుల విషయానికి వస్తే.. నవోదయ విద్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న రఘువీర్ గుప్తా తండ్రి కాగా.. తల్లి ఇంట్లోనే ఉంటారని తెలుస్తోంది. మధ్యప్రదేశ్ లోని శివపురిలోని శ్రీరామ్ కాలనీలో వారి నివాసం. గణితంలో గ్రాడ్యుయేషన్.. ఇంగ్లిషు లిటరేచర్ లో మాస్టర్స్ చేసిన ఆమె.. గ్వాలియర్ నుంచి బీఈడీ చేశారు.

# కేంద్ర బడ్జెట్.. 36 రకాల ఔషధాలపై 100 శాతం పన్ను మినహాయింపు



**న్యూఢిల్లీ:**కేంద్ర బడ్జెట్ మొత్తం 36 రకాల ఔషధాల పై 100 శాతం పన్ను మినహాయింపునిచ్చారు. దాంతో రోగులపై ఆర్థిక భారం తగ్గనుంది. అత్యవసరమైన చికిత్సలకు ఖర్చును తగ్గించే లక్ష్యంతో 36 రకాల ఔషధాలపై 100 శాతం కస్టమ్ డ్యూటీ మినహాయింపును ఇస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2025–26 బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ముఖ్యం గా క్యాన్సర్ రోగులకు ఈ కస్టమ్ డ్యూటీ మినహాయింపుతో అధిక ప్రయోజనం కలుగనుంది. 2024 ఫిబ్రవరిలో కూడా ప్రభుత్వం మూడు రకాల క్యాన్సర్ ఔషధాలపై జీఎస్టీని రద్దు చేసింది. జీఎస్టీ రద్దయిన ఔషధాల్లో ఉన్నాయి. 36 రకాల ఔషధాలపై కస్టమ్ 100 శాతం కస్టమ్ డ్యూటీ మినహాయింపుతోపాటు మరో ఆరు రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలపై రాయితీ కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.వాటిలో క్యాన్సర్ వ్యాధి చికిత్సకు వినియోగించే ఔషధాలు, అరుదైన వ్యాధులకు అవసరమయ్యే ఔషధాలు, తీవ్ర అనారోగ్యాలకు సంబంధించిన ఔషధాలు ఉన్నాయని నిర్మలా సీతారామన్ చెప్పారు.

# కూన అదరహో సిక్కోలులోనే ఫస్ట్ లీడర్ ..!

**అమరావతి:**స్థానికంగా కొన్ని దశాబ్దాలుగా ఉన్న డిమాండ్‌ను నెరవేర్చేందుకు ఆయన చిత్తశుద్ధితో ప్రయత్నించారు.

రాజకీయాల్లో మాటల దూకుడే కాదు.. చేతల్లోనూ దూకుడు చూపించాలి. అప్పుడు ఆ నేత తీరే వేరుగా ఉంటుంది. తరచుగా మీడియా ముందుకు వచ్చి.. వైసీపీపై విమర్శలు గుప్పించే సిక్కోలు నాయకుడు, ఆముదాలవలస శాసన సభ్యుడు కూన రవికుమార్.. నోటికే కాదు.. చేతులకు కూడా పని చెప్పారు. స్థానికంగా కొన్ని దశాబ్దాలుగా ఉన్న డిమాండ్‌ను నెరవేర్చేందుకు ఆయన చిత్తశుద్ధితో ప్రయత్నించారు. అది ఇప్పుడు సాకారం దాలుస్తోంది.ఆముదాలవలస నియోజకవర్గంలో త్వరలోనే భారీ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇది సుమారు 1600 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్లాంటు ద్వారా



ప్రత్యక్షం గా 4 వేల మందికి ఉద్యోగాలు లభిస్తుండగా.. మరో 10 వేల మందికిపైగా పరోక్ష ఉపాధిని సొంతం చేసుకుంటారు. దీంతో ఆముదాల వలస నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకునే అవకాశం లేకుండా పోతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సవాళ్లు ఎదుర్కొని..!మూడు దశాబ్దాల కిందటే.. ఈ ప్లాంటు ఏర్పాటు చేయాలని భావించారు. కానీ, సరైన ప్రతిపాదనలు, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేవారు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. ఈ దఫా విజయం దక్కించుకున్న కూన రవికుమార్.. ఇక్కడ విద్యుత్ ప్లాంటను ఏర్పాటు చేసి తీరాల్సిం దేనని పట్టుబట్టారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరిస్తూ. .చంద్రబాబు కు సుదీర్ఘ లేఖ రాశారు. తర్వాత నేరుగా అమరావతికి వచ్చి కలిశారు.కూన ప్రయత్నానికి హర్షం వ్యక్తం చేసిన చంద్రబాబు పచ్చజెండా ఊపారు.

# తిరుమలలో మళ్లీ అపచారం.. శ్రీవారి ఆలయంపై విమానం చక్కర్లు



**తిరుమల :**తిరుమల శ్రీవారి ఆలయం పైనుంచి మరోసారి ఓ విమానం చక్కర్లు కొట్టింది. శనివారం నాడు ఆలయ గోపురంపై నుంచి విమానం వెళ్లింది. దీనిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీవారి ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం నిషేధం. ఆలయం పై నుంచి రాకపోకలు సాగిస్తే ఉపద్రవాలు సంభవిస్తాయని ఆగమ పండితులు టీడీపీకి సూచించారు. ఈ నేపథ్యంలోనే శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్లకుండా చరయలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి టీటీడీ అనేకసార్లు ఫిర్యాదు చేసింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రాంతాన్ని కోరింది.

# ఆదిలాబాద్ జిల్లాలో విషాదం..

## పురుగుల మందు తాగి మామ మేనకోడలు ఆత్మహత్య

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పురుగుల మందు తాగి ఇద్దరు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన తలమడుగు మండలం ఉండం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన రాకేశ్, ఆయన భార్య లావణ్య, కూతురు ప్రశంస, మేనకోడలు స్పందన వారి చేనుకు వెళ్లారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ, రాకేశ్, ఆయన మేన కోడలు



పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వారిని రిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. వారిద్దరూ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సీఐ ఫణీందర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 5 లక్షలకు పెంపు.. రైతులు ఎలా అప్లై చేసుకోవాలంటే..!




**న్యూఢిల్లీ:**బడ్జెట్‌లో రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితిని పెంచింది. ప్రస్తుతం రూ.3లక్షలుగా ఉన్న ఈ పరిమితిని.. రూ.5లక్షల వరకు పెంచుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని 1998లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకుని వ్యవసాయం సహా మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో స్వల్పకాలిక రుణాన్ని పొందవచ్చు. ఈ కార్డుల ద్వారా వ్యవసాయ సహా ఇతర అనుబంధ కార్యకలాపాలైన ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల కొనుగోలు, కూలీల ఖర్చు, పంట కోత ఖర్చులు వంటి అవసరాల కోసం ఈ కార్డు ద్వారా లోన్ తీసుకోవచ్చు. ఈ కిసాన్ క్రెడిట్ కార్డులతో బీమా సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఈ కిసాన్ క్రెడిట్ కార్డులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో పొందవచ్చు.ఆఫ్‌లైన్‌లో కిసాన్ క్రెడిట్ కార్డు ఎలా పొందాలంటే..కిసాన్ క్రెడిట్ కార్డు కావాలనుకునే రైతులు.. తమ అకౌంట్ ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేటు బ్యాంకును సంప్రదించాలి. అక్కడ కిసాన్ క్రెడిట్ కార్డు దరఖాస్తు ఫారమ్ తీసుకుని.. అందులో పేర్కొన్న వివరాలను నమోదు చేయాలి. ఐడీ ప్రూఫ్ కింద ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్‌పోర్టుల్లో ఏదో ఒకటి చూపించాలి. దీనితో పాటు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, వ్యవసాయ భూమి పత్రాలను ఆ దరఖాస్తు ఫారమ్‌కు జత చేసి బ్యాంకులో సమర్పించాలి. అప్పుడు సంబంధింత బ్యాంకులు ఆ వివరాలను సరిచూసుకుని.. ఐదేళ్ల కాలపరిమితితో కూడిన కిసాన్ క్రెడిట్ కార్డును మంజూరు చేస్తుంది.ఆన్‌లైన్‌లో ఎలా..ఆన్‌లైన్‌లో కిసాన్ క్రెడిట్ కార్డు పొందాలంటే ముందుగా సంబంధిత బ్యాంక్ వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి. అందులో రుణాలకు సంబంధించిన ఆప్షన్ ఎంచుకుని.. అందులో కిసాన్ క్రెడిట్ కార్డు అనే ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. అక్కడ అడిగిన వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు పూర్తయిన తర్వాత ఒక రిఫరెన్స్ నంబర్‌ను పొందుతారు. దాన్ని ఆధారంగా కార్డు స్టేటస్‌ను తెలుసుకోవచ్చు.

## వండుతున్న ఆహారంలో బూడిద పోసిన పోలీస్

**ప్రయాగ్ రాజ్ :**ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం అయిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు కోట్ల సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో... వారందరికీ ఆకలి తీర్చేందుకు అనేక మంది అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.తరలవస్తున్న భక్తుల కోసం అక్కడికక్కడే వండి వేడి వేడి ఆహారాన్ని అందిస్తుంటారు. వారి ఆకలి తీరుస్తుంటారు. ఇలా ఆధ్యాత్మిక చింతనతో వస్తోన్న భక్తులకు ఆకలి తీర్చే అద్భుతమైన కార్యక్రమం వద్దకు తాజాగా వెళ్లిన ఓ పోలీస్ అధికారి.. అక్కడ జరుగుతున్న వంటల్లో బూడిద పోశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.అవును.. ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు తరలివస్తోన్న కోట్లాది మంది భక్తులలో కొంతమందికి పలువురు భక్తులు స్వచ్ఛందంగా ఆహారాన్ని సిద్ధం చేసి అందిస్తున్నారు. పుణ్యస్థానాల కోసం తరలి వస్తున్న భక్తులకు అన్నదాన కారక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. అలాంటి ఒక చోటుకు వచ్చిన పోలీస్ అధికారి ఒకరు దారుణంగా ప్రవర్తించారు.ఈ సమయంలో భండారా వద్ద భక్తులకు ఆహారం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా.. ఇటుకల పొయ్యిపై పెద్ద పెద్ద పాత్రల్లో అన్నం, కూరగాయలు వండుతున్నారు.



ఈ క్రమంలోనే అక్కడకు వచ్చిన ఓ పోలీస్ అధికారి అక్కడే ఉన్న బూడిద (బూడిద కలిసి మట్టి) తీసుకొచ్చి ఉడుకుతున్న వంటల్లో పోశారు. దీంతో... ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. ఇది చూసిన భక్తులు ఒక్కసారిగా ఆధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతటి పవిత్ర కార్యక్రమానికి తరలి వస్తున్న భక్తుల కోసం సమకూరుస్తున్న వంటల్లో బూడిద పోయడం ఏమిటంటూ మండిపడుతున్నారు. ఆ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆన్ లైన్ వేదికగా డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేశారు యూపీ సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ... కుంభమేళాకు తరలివస్తున్న భక్తులకు ఆహారం, నీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్న వారి మంచి ప్రయత్నాలను.. రాజకీయ శతృత్వం కారణంగా నాశనం చేయడం దారుణం అని రాసుకొచ్చారు!ఈ పరిణామాల నేపథ్యంలో సదరు పోలీస్ అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు సిద్ధమయ్యారని అంటున్నారు. ఈ క్రమంలో... సదరు పోలీస్ అధికారిని సస్పెండ్ చేశారని తెలుస్తోంది. ఇలాంటి వాటిని ఏమాత్రం ఉపేక్షించకూడదని భక్తులు కామెంట్ చేస్తున్నారు.

## అమెరికాలో మరో విమాన ప్రమాదం.. 6గురు దుర్మరణం



**అమెరికా:**ఫిలడెల్ఫియా రాష్ట్రంలో ఒక చిన్న విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోయింది.అగ్రరాజ్యం అమెరికాలో అనూహ్య ప్రమాదం ఒకటి చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం చోటు చేసుకున్న విమానం – సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో పలువురు మరణించిన విషాదం నుంచి బయటకు రాక ముందే మరో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఫిలడెల్ఫియా రాష్ట్రంలో ఒక చిన్న విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోయింది. అది కూడా జనావాసాల మధ్య కూలిపోయింది. ఈ సందర్భంగా పెద్ద పేలుడు చోటు చేసుకుంది. పెద్ద శబ్దంతో కూలిపోవటం.. ఆ వెంటనే భారీగా మంటలు ఎగిసిపడటంతో చుట్టుపక్కల ఉన్న వారికి అసలేం జరిగిందో అర్థం కాని పరిస్థితి. కొద్ది క్షణాలకు విమానం కూలిన విషయాన్ని గుర్తించి షాక్ తిన్నారు.విమానం కూలిన వేళ.. చోటు చేసుకున్న పేలుడు.. భారీగా ఎగిసిపడిన మంటల వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఫిలడెల్ఫియాలోని షాపింగ్ మాల్ కు సమీపంలో విమానం టేకాఫ్ అయ్యింది. కాసేపటికే ఇళ్లపై కూలిపోయింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇళ్లు.. కార్లు దగ్ధమయ్యాయి. విమానం కూలినంతనే భారీ పేలుడు చోటు చేసుకుంది.సమాచారం అందుకున్నంతనే అధికారులు స్పందించి.. సహాయక చర్యలు చేపట్టారు. మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లుగా తెలుస్తోంది. మరణించిన వారిలో ఇద్దరు పైలెట్లు.. నలుగురు ప్రయాణికులుగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానాన్ని లీఆర్ జెట్ 55గా గుర్తించారు. ఈ విమాన ప్రమాదంపై పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ శాప్రియా స్పందిస్తూ.. సహాయక చర్యల్ని ముమ్మరం చేయాలని ఆదేశించారు.ప్రమాదం నేపథ్యంలో చుట్టుపక్కల ప్రాంతాల రోడ్లను మూసేసి.. సహాయక చర్యలు చేపట్టారు. సాంకేతిక లోపంతోనే ఈ విమాన ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఫెలెడెల్ఫియా విమానాశ్రయం నుంచి బిజినెస్ సంబంధిత జెట్స్.. చిన్న విమనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. విమానంలో ప్రయాణిస్తున్న వారి వివరాలు బయటకు రావాల్సి ఉంది. శుక్రవారం ఉదయమే అమెరికాలోని వాషింగ్టన్ డీసీ సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకోవటం.. ప్రయాణికుల విమానం.. తెలిసిందే.

## కేజ్రీవాల్ గెలిస్తే ఆ రెండు కూటములకూ సవాలేనా ?

**ఢిల్లీ :**ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆప్ చావో రేవో అన్నట్లుగా పోరాడుతోంది. ఈసారి గెలిచి వరసగా నాలుగో సారి సీఎం కావాలని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భావిస్తున్నారు.ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆప్ చావో రేవో అన్నట్లుగా పోరాడుతోంది. ఈసారి గెలిచి వరసగా నాలుగో సారి సీఎం కావాలని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భావిస్తున్నారు. ఆయన తనదైన ఎన్నికల వ్యూహాలతో దూకుడు చేస్తున్నారు. ఆప్ కి విజయమో వీర స్వర్గమో అన్నట్లుగా కేజ్రీవాల్ కాంపెయిన్ సాగుతోంది.ఇక చూస్తే బీజేపీ ఏ మాత్రం తీసి పోవడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి అన్నింటినీ సిద్ధం చేసుకుని మరీ ఢిల్లీలో యుద్ధం చేస్తోంది. బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు అంతా కూడా మోహిరిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం ప్రత్యేక దృష్టి పెట్టారు.అదే విధంగా మిత్ర పక్షాల నేతలను రంగంలోకి దించుతున్నారు. నిజానికి చూస్తే ఆప్ ఓటమి చెందాలి. కానీ బలంగా గ్రౌండ్ లెవెల్ లో ఇప్పటికీ ఆ పార్టీ ఉందని పోలింగ్ కి దగ్గర పడే కొద్దీ విజయావకాశాలు పెరుగుతున్నాయని అంటున్నారు. దానికి కారణం ఆప్ గెలిస్తే ముఖ్యమంత్రి ఎవరు అన్నది అందరికీ తెలుసు. అదే బీజేపీ గెలిస్తే సీఎం ఎవరు అవుతారో కూడా తెలియదు.కాషాయం పార్టీకి ఇది పెద్ద మైనస్ గా మారుతోంది. అంతే కాదు ఢిల్లీలో ఉన్న ఉన్నత వర్గాలు మధ్యతరగతి వర్గాలు ఇపుడు ఆప్ దిశగా పోలరైజ్ అవుతున్నారు అన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి.



ఆప్ తన పాలనలో తప్పులు చేసి ఉండవచ్చు కానీ మెరుగైన పాలన అందించింది అన్నది ఈ వర్గాల భావనగా ఉంది. పైగా ఢిల్లీ ఓటర్లు ప్రతీ సారీ విలక్షణమైన తీర్పుని ఇస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీని గెలిపిస్తున్నారు ఏడు ఎంపీ సీట్లు ఉంటే అన్నీ కమలానికి ఇస్తున్నారు. అదే అసెంబ్లీ ఎన్నికలకు వస్తే మాత్రం ఆప్ కే పట్టం కడుతున్నారు. ఈసారి కూడా వారు ఆ ఆనవాయితీనే కొనసాగిస్తారు అని అంటున్నారు.మరో వైపు చూస్తే కాంగ్రెస్ పోటీ వల్ల ఆప్ కి నష్టం అని మొదట్లో వినిపించినా ఓటర్ల వివేచన ముందు కాంగ్రెస్ వీగిపోతోంది అని అంటున్నారు. దాంతో పోటీ ఆప్ బీజేపీల మధ్య ముఖాముఖీగా మారుతోంది అని అంటున్నారు. ఈ పరిస్థితి కూడా ఆప్ కి అతి పెద్ద అడ్వాంటేజ్ గా మారుతోది.అదే విధంగా ఇండియా కూటమి మిత్రులు అయిన సమాజ్ వాదీ పార్టీ ఎన్సీపీ, తృణమూల్ కాంగ్రెస్ వంటివి ఆప్ కి మద్దతుగా నిలబడడంతో పెద్ద ఎత్తున బడుగు వర్గాలు ఇతర అణగారిన వర్గాల మద్దతు ఆప్ కి దక్కుతోంది. ఇక ఎన్నికలు మరి కొద్ది రోజులకు వచ్చేశాయంనగా వస్తున్న సర్వేలు సైతం ఆప్ కి ఈసారి సీట్లు తగ్గినా అధికారం మాత్రం దక్కుతుందని తేల్చేస్తున్నాయి. కనీసంగా 38 నుంచి 40 దాకా సీట్లు ఆప్ కి వస్తాయని బీజేపీ గతసరి వచ్చిన ఆరేడు సీట్ల నుంచి నాలుగింతలు పెంచుకుంటుంది తప్ప అధికారానికి మాత్రం దూరంగానే ఉంటుందని అంటున్నాయి.ఇక ఈ సర్వేలు కనుక నిజమై ఆప్ మరోసారి ఢిల్లీ పీఠమెక్కితే రెండు జాతీయ కూటములకు ఒక సవాల్ గా మారుతుందని అంటున్నారు. ఇండియా కూటమిలో అమాంతం కేజ్రీవాల్ ప్రాధాన్యత పెరిగిపోతుందని విశ్లేషి స్తున్నారు. అదే విధంగా కాంగ్రెస్ కూడా ప్రత్యర్థిగా పోటీ పడడంతో మిత్రులు అంతా కలసి ఆ పార్టీని టార్గెట్ చేసి నాయ కత్వ స్థానం అందుకున్నా అందుకుంటారు అంటున్నారు .అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయేను సవాల్ చేసేలా కేజ్రీవాల్ మళ్ళీ పూర్తి బలవంతుడిగా మారుతారు అని అంటున్నారు. అది ఇండియా కూటమిని ఇంకా బలోపేతం చేస్తుందని చెబుతున్నారు. మొత్తానికి బీజేపీకి ఢిల్లీలో ఓటమి దక్కితే ఆ ప్రభావం బీహార్ ఎన్నికల మీద అంటున్నారు.

## పాస్ పోర్ట్ కోర్టులో ఉంటే... ఎన్నారై అమెరికాకు ఎలా వెళ్లాడు?



**అమెరికా :/ఢిల్లీ :**ప్రాథమికంగా కోర్టు దిక్కారానికి పాల్పడినందుకు సుప్రీంకోర్టులో దోషిగా నిర్ధారించబడి, పాస్ పోర్ట్ ను కోర్టులో డిపాజిట్ చేసిన ఓ ఎన్నారై.. తాజాగా దేశం విడిచి అమెరికాకు వెళ్లిపోయారట.భారతదేశంలో ప్రతీ ఇంటికీ ఓ దొడ్డి దారి ఉంటుంది అనేది ఓ సినిమాలోని డైలాగ్! ఈ ప్రపంచంలో ప్రతీ దానికీ ఓ రేటు ఉంటుంది.. ఇది మరో సినిమాలోని డైలాగ్! కొన్ని ఘటనలు తెరపైకి వచ్చినప్పుడు పైన చెప్పుకున్న రెండు డైలాగులకూ బలం చేకూరుతుంటుందని అంటారు. ఈ క్రమంలో పాస్ పోర్ట్ కోర్టు చేతిలో ఉంటే.. ఎన్నారై అమెరికాకు వెళ్లిన ఘటన తెరపైకి వచ్చింది!అవును... ప్రాథమికంగా కోర్టు దిక్కారానికి పాల్పడినందుకు సుప్రీంకోర్టులో దోషిగా నిర్ధారించబడి, పాస్ పోర్ట్ ను కోర్టులో డిపాజిట్ చేసిన ఓ ఎన్నారై.. తాజాగా దేశం విడిచి అమెరికాకు వెళ్లిపోయారట. దీంతో... ఈ వ్యవహారంపై కోర్టు సీరియస్ అయ్యింది. అతడు వెళ్లడానికి ఎవరు సహాయం చేశారో కనుగొనడానికి అతన్ని అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

విడాకులు తీసుకున్న తర్వాత అన్ని వివాదాలకూ ముగింపు పలికేలా వారి మధ్య కుదిరిన సెటిల్ మెంట్ లో భాగంగా... తన 10 ఏళ్ల కుమారుడి సంరక్షణను, అతని మాజీ భార్యకు అప్పగించాలని కోర్టు ఎన్నారై మనీష్ చోకర్ ను ఆదేశించింది. అయితే అతను ఆ ఆదేశాలను పాటించలేదు. దీంతో.. అతడిపై కోర్టు దిక్కార అభియోగాలు మోపబడ్డాయి.దీనికి సంబంధించిన విచారణ జనవరి 22న జరగగా.. కోర్టుకు హాజరుకాలేదు మనీష్ చోకర్. ఈ సమయంలో అతని తరుపున సీనియర్ లాయర్ వికాస్ సింగ్ స్పందిస్తూ.. తదువరి విచారణ తేదీన అతడు హాజరవుతాడని బెంచ్ కి హామీ ఇచ్చారు. అయితే.. ఆ మరుసటి విచారణ తేదీ జనవరి 29న కూడా అతడు కోర్టులో హాజరు కాలేదు.దీనిపై స్పందించిన అతని తరుపు న్యాయవాది.. అతడు తన రెండో భార్యతో కలిసి ఉంటున్న కుమారుడికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో అమెరికాకు వెళ్లిపోయారని కోర్టుకు తెలిపారు. దీంతో.. కోర్టు అధికార పరిధి నుంచి తప్పించుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది ధర్మాసనం.ఈ సందర్భంగా స్పందిస్తూ... అతని పాస్ పోర్ట్ కోర్టు కస్టడీలో ఉన్నప్పటికీ.. అతడు అమెరికా.. లేదా, ఏదైనా దేశానికి పాస్ పోర్ట్ లేకుండా ఎలా వెళ్లగలరని ప్రశ్నించింది. ఈ విషయం తెలిసి తాము ఆశ్చర్యపోతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది!ఇదే సమయంలో... మనీష్ ను అరెస్ట్ చేయడానికి చట్టప్రకారం సాధ్యమయ్యే ప్రతీ చర్యను తీసుకోవాలని హోం మంత్రిత్వ శాఖను ఆదేశిస్తామని తెలిపింది. దీంతో... ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## గోల్డ్ హబ్ గా మంగళగిరి.. లోకేశ్ కొత్త కల ఆవిష్కరణ

**అమరావతి:**తాజాగా మంగళగిరి రూపురేఖలు మార్చటమే కాదు.. ఎవరూ ఊహించని ఇమేజ్ ను తాను క్రియేట్ చేస్తానంటూ నమ్మకంగా చెబుతున్నారు ఏపీ మంత్రి నారా లోకేశ్.మంగళగిరి అన్నంతనే పానకాల నరసింహ స్వామి టెంపులు గుర్తుకు వస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత మంగళగిరి కేంద్రంగా అమరావతి నగరానికి తెర తీశారు చంద్రబాబు. తాజాగా మంగళగిరి రూపురేఖలు మార్చటమే కాదు.. ఎవరూ ఊహించని ఇమేజ్ ను తాను క్రియేట్ చేస్తానంటూ నమ్మకంగా చెబుతున్నారు ఏపీ మంత్రి నారా లోకేశ్. మంగళగిరి నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన.. మంగళగిరిని కొత్త తరహాలో డెవలప్ చేయాలని.. దాన్నో నయా నగరంగా రూపొందించాలన్న యోచనలో ఉన్నారు. దీనికి సంబంధించిన నమో ప్లాన్ ను తాజాగా ఆయన ఆవిష్కరించారు.



మంగళగిరిలో భారీ గోల్డ్ హబ్ ను ఏర్పాటు చేయాలన్న ఆలోచనను షేర్ చేసిన ఆయన.. అందుకు తగ్గట్లు ఇప్పటివరకు చేసిన గ్రౌండ్ వర్కును బయటపెట్టారు. త్వరలో దేశంలోనే అతి పెద్ద గోల్డ్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతుందని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే దీనికి సంబంధించిన పని జరుగుతున్నట్లుగా లోకేశ్ వెల్లడించారు. ఇప్పటికే మంగళగిరిలో ఎయిమ్స్ తో పాటు..

పలు ప్రముఖ విద్యా సంస్థల్ని మంగళగిరికి చుట్టుపక్కల ఏర్పాటు చేస్తున్నారు.

దేశంలో నవీ ముంబయి.. కోల్ కతా.. కోయంబత్తూరు లాంటి నగరాల్లో జ్యూయలరీ పార్కులు ఉన్నాయని.. అదే తరహాలో దేశంలోనే అతి పెద్దదైన జ్యూయలరీ పార్కును మంగళగిరిలో ఏర్పాటు చేయనున్నట్లుగా లోకేశ్ వెల్లడించారు. ముంబయి.. దేశంలోనే అతి పెద్ద జ్యూయలరీ పార్కుగా చేసేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. ముంబయిలో రూ.50వేల కోట్ల పెట్టుబడులతో దాదాపు లక్షమందికి ఉపాధి కల్పిస్తుందని.. దానికి ధీటుగా మంగళగిరిలో అతి పెద్ద జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కును ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. మంగళగిరిలో సంప్రదాయ స్వర్ణకార కుటుంబాలు భారీగా ఉన్నాయి. వారి చేతి నిండా పని కల్పించేందుకు వీలుగా ఈ ప్రాజెక్టును ప్లాన్ చేసినట్లుగా తెలుస్తోంది. మంగళగిరిలోని తెనాలి రోడ్డు వెంట ఉన్న అక్షయ పాత్ర భవన సముదాయానికి దక్షిణంగా ఆత్మకూరు ప్రాంత పరిధిలో ఈ గోల్డ్ హబ్ ను ఏర్పాటు చేస్తారని చెబుతున్నారు.

ఆత్మకైరు సర్వే నంబర్లు 133, 134 135, 136లలో ఉన్న ప్రభుత్వ ఖాళీ.. ఎసైన్డ్ భూముల్లో 60 ఎకరాల్ని అధికారులు సిద్ధం చేసినట్లుగా తెలుస్తోంది.

ఈ పార్కు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

12 వేల మంది స్వర్ణకార వృత్తిదారులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో జ్యూయలరీ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.

అంచెలంచెలుగా అతి పెద్ద గోల్డ్ హబ్ గా డెవలప్ చేయటం.. రాబోయే రోజుల్లో దీన్ని మినీ దుబాయ గా మార్చాలన్నది లోకేశ్ ఆలోచనగా చెబుతున్నారు. ఇంతకూ మంగళగిరిలో ఏర్పాటు చేసే గోల్డ్ హబ్ లో ఏముంటాయి? అన్న ప్రశ్నకు చాలా క్లారిటీతో సమాధానం చెప్పేస్తున్నారు.లోకేశ్ విజన్ కు తగ్గట్లు ఇప్పటికే పక్కా ప్లాన్ సిద్ధమైంది. దాని ప్రకారం చూస్తే..

– గోల్డ్ హబ్ లో రత్నాలు.. బంగారంతో కూడి ఆభరణాల్ని.. అంతర్జాతీయ ప్రమాణాల్లో అత్యంత నైపుణ్యంగా తయారు చేయటం.

– ఈ ఆభరణాలకు తక్కువగా తరుగు ఉండేలా చూడటం.– సాధారణంగా వ్యాపారసంస్థలు తరుగును 10 శాతంగా లెక్కిస్తుంటాయి. కానీ.. ఈ పార్కులో కొనుగోలుదారులకు తరుగు దాదాపు 3 శాతమే ఉంటుంది.– ముక్కుపుడక నుంచి వడ్డాణం వరకు అన్నీ రకాల మోడళ్లు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఇందుకు అవసరమైన అత్యాధునిక మిషనరీ అంతా పార్కులో ఉంచుతారు.

– ఎన్ ఏబీఎల్ గుర్తింపు పొందిన టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు– జ్యూయలరీ పార్కు కోసం స్వర్ణకారులను సిద్ధం చేస్తారు. ఇందుకోసం లోకేశ్ సొంత ఖర్చులతో ఎల్ఎన్ గోల్డ్‌స్మిత్ ఫౌండేషన్ పేరిట ఓ సంస్థను స్థాపిస్తారు. ఇందులో స్వర్ణకారులందరికీ ఆధునిక డిజైన్ల తయారీపై శిక్షణ ఇప్పిస్తారు.ఇందుకోసం గౌతమబుద్ధ రోడ్డులో ఐదు అంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకుకోవటం గమనార్హం.– ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 670 మంది స్వర్ణకారులకు ఉచితంగా శిక్షణ ఇస్తారు. పూర్తి చేసుకున్న వృత్తిదారులకు పని కల్పించే బాధ్యతను కూడా లోకేశ్ వ్యక్తిగతంగా తీసుకుంటారని చెబుతున్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న భద్రాచల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ

**భద్రాచలం ఎమ్మార్పీఎస్ మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు గుండె సుహాసిని**

నాయకులు రావులపల్లి ఈశ్వరయ్య మాదిగఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01.** భద్రాచలం ఎమ్మార్పీఎస్ కార్యకర్త అయిన ధనలక్ష్మి మాదిగ పిల్లలు అనారోగ్యంతో కొత్తగూడెం హాస్పిటల్లో చికిత్స పొందడం జరుగుతుంది వారిని పరామర్శించడానికి వెళ్లి ఆర్థిక సాయం చేసిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ తెల్లం సమ్మక్క ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్య వాణి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మిరియాల రమాదేవి మాదిగ ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి సమత మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొక్క రాంబాబు మాదిగ మరియు రజిత మాదిగ తదితరులు పాల్గొన్నారు

# తోడుకు తింటున్న ఇసుక తోడేళ్లు

**ఏ అధికారులతో మాకేంటి మమ్మల్ని ఆపేవారు ఎవరు అంటూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రాక్షసులు పగలు రాత్రి తేడా లేకుండా ఏ అధికారి అన్న భయంలేకుండా ఎంత యదేచ్ఛగా అక్రమ దందాకు పలుపడుతున్నారంటే**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 01.** లక్ష్మీదేవి పల్లి మండలం లో వీరికి ఎవరి అండ ఎవరితో స్నేహం బలంగా ఉందని అనుమానాలకు దారితీస్తుంది లేదా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ దండిగా సంపాదిస్తూ వారికి ఎదురైన అధికారులకు సొమ్ము ఆశ చూపిస్తున్నారా అన్న విషయంలో అనేక విధాలుగా ఆరోపణలు వెలువడుతున్నాయిలక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండ చెమ్ముడుగూడెం అనిశెట్టిపల్లి హేమచంద్రపురం ప్రాంతాల నుండి అక్రమ ఇసుక దందా అడ్డు అదుపు లేకుండా మూడు పూలు ఆరుకాయల్లా కొనసాగుతుంది ఈ ప్రాంతాలకు ప్రభుత్వ అధికారులు వెళ్తారు అక్రమ ఇసుక తోలుతున్న వారిని పట్టుకున్నామని చెబుతున్నారు వారిపై కేసులు పెడుతున్నాము అంటున్నారు కానీ అక్రమ ఇసుక దందా ఎందుకు ఆగడం లేదు ఎవరి వైఫల్యం ఎవరి ప్రోత్సాహం లక్షలు




రూపాయలు అక్రమంగా రాబందులపాలైనట్టు ప్రభుత్వ హుండీకి గండి పెడుతున్న అధికారులు మాత్రం ఎందుకు ?కేవలం నామమాత్రపు పనితనం చూపిస్తున్నారు అక్రమ ఇసుక రవాణాను చేస్తున్న వారిని పూర్తిస్థాయిలో నిర్మూలించలేకపోవడానికి గల కారణం ఏంటి అంటే అక్రమ ఇసుక కబ్జాదారులకు ప్రభుత్వ అధికారులు కొమ్ముకాస్తున్నారా?? లేదంటే భయపడుతున్నారా అన్న మాదిరిగా ఇక్కడ



కనపడుతుంది గత మూడు రోజుల నుండి లక్ష్మీదేవి పల్లి మండలంలో రెవెన్యూ అధికారులు అక్రమ ఇసుక కబ్జాకారులను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని చెబుతున్నారు కానీ అధికారులకు కనులం ముందే అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారు తప్పించుకొని వెళ్లిపోవడం ఏంటి.?? తప్పించుకోని పోతున్నారా అధికారులు దండుకొని వదిలేస్తున్నారా? అన్న కోణంలో ప్రజలు పలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు

# సిద్దిపేట పట్టణ కేంద్రంలో ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట పట్టణ కేంద్రంలో ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీచైతన్య స్కూల్పైన చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ సిద్దిపేట ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్**



**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న శ్రీ చైతన్య ,నారాయణ మరియు ఇతర స్కూళ్ల పైన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కొండం సంజీవ్ కుమారు అన్నారు. విద్యా సంవత్సరం ముగియక ముందే ముందస్తు అడ్మిషన్ చేస్తు పేద విద్యార్థుల కుటుంబాలు దగ్గరికి వెళ్లి వసంత పంచమి పేరుటా అడ్మిషన్ చేస్తే అడ్మిషన్ 50% మాఫీ అయితది అని చెప్పేసి విద్యార్థి కుటుంబాల తల్లిదండ్రులను మభ్య పెడతావున్నారు. ఈ విషయాన్ని మీరు దగ్గరికి గతంలో తీసుకువెళ్లిన ఎం ఏ వారస్కు ఆఫీస్కి పరిమితం అవుతూ గ్రౌండ్లో తిరగడం లేదని నవంబర్ నెలలో నారాయణ అడ్మిషన్ మొదలుపెట్టిందని చెప్పిన చర్యలు తీసుకోవడం స్కూల్లో మిగతా స్కూల్ అడ్మిషన్ ముందు తీసుకుని మొదలు పెట్టిన పరిస్థితి ఉంది ముందు అడ్మిషన్లు ఆపకుంటేచేస్తారని అన్నారు.

# వైభవంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి :1** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అర్చకులు ఆనందయ్య శర్మ, ఉమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి ,గౌరీ ,కలశ పూజ లింగార్చన తదితర కార్యక్రమాలను జరిపించారు. మంత్రోత్సవాల నడుమ హోమం ఘనంగా నిర్వహించారు దంపతులు పాల్గొని పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళ హారతులు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఏఎంసి చైర్ పర్సన్ సబేరా బేగం గౌస్, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు ప్రముఖ వైద్యుడు సత్యనారాయణ స్వామి తాజా మాజీ ఎంపీటీసీ నాగరాణి ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం



అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల గుండా స్వామి వారి శోభాయాత్రను కన్నుల పండుగ నిర్వహించారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసయ్య మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షుడు బాబు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దేవాంతం ప్రధాన కార్యదర్శి రమేష్



ఉపాధ్యక్షులు దేవదాస్ సుదర్శన్ సంయుక్త కార్యదర్శి అంబదాస్ కోశాధికారి బాలరాజు యూత్ అధ్యక్షుడు భాస్కర్ కార్యదర్శి విష్ణుమూర్తి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సభ్యులు భాస్కర్ శ్రీకాంత్ మనోహర్ రమేష్ అజయ్ రవి భీమేశ్వర్ నందన్ రాజు నాయకులు గౌస్ రామ్ రెడ్డి గిరిధర్ రెడ్డి లింగాగౌడ్ కిషన్ ఎల్లయ్య పరశురాములు తదితరులు పాల్గొన్నార

# బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డిని అభినందించిన హరీష్ రావు

**సిద్దిపేట :** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నూతన సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డిని, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అభినందించారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి స్మాట్ స్టేట్ జనరల్ సెక్రటరీ జగ్గు మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి హరీష్ రావు ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బి స్మాట్ నూతన సంఘానికి తమ సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు నాణ్యమైన బోధనను అందించి, విద్యార్థులను భావిభారత పౌరులుగా తయారు చేయడంలో ముందు వరసలో నిలవాలని కోరారు. ప్రైవేట్



పాఠశాలల ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ,పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ జిల్లా ప్రతినిధులు సంపత్ కుమార్, భగవాన్ రెడ్డి, రమేష్, రవీందర్ రెడ్డి ,శ్రీకాంత్ ,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు

**శిక్షణ పూర్తి కాగానే ప్రభుత్వంలో లేక ప్రైవేట్ లో ఉద్యోగాలు చేసుకోవచ్చు ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దు ముందు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందిసైబర్ నేరాల పట్ల మీరు మీకుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి.**

**సిద్దిపేట :** ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ సిద్దిపేట శిక్షణ పొందుతున్న నర్సులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన




వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన. సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సబిత, కాలేజ్ సిబ్బంది, శిక్షణ పొందుతున్న నర్సులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి లాగా ఉంది

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్ధిపేటబీ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ లాగా ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఎద్దేవా చేశారు. బడ్జెట్ రైలుకు అనేక ఇంజన్లు ఉన్నాయని దీంతో అది కాస్త పట్టాలు తప్పిందని అన్నారు. దేశంలో ద్రవయోల్బణం పేదరికం నిరుద్యోగం వంటి తీవ్రమైన సమస్యలు ఉండటంతో పాటు రోడ్లు నీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. నిరుద్యోగులు మహిళలు ఇలా అన్ని రంగాల వారికి మరోసారి కేంద్ర బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. కేవలం బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రానికి బడ్జెట్లో పెద్దపీట వేయడం కచ్చితంగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని అన్నారు. సిద్దిపేట జిల్లాలో రైలు రోడ్లు నిర్మాణానికి ఉపాధి రంగాల ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజలను మోసం చేసిందని అన్నారు.



దేశంలో అధిక జనాభా కలిగి ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయనుకుంటే బిజెపి ప్రభుత్వం ప్రజలను మళ్లీ చీకటి లోకి నెట్టేలా బడ్జెట్ ఉందని అన్నారు. ఎన్నడూ లేనిది వ్యవసాయ రంగాలపై రైతులపై కేంద్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తున్నదని అన్నారు. ఈ బడ్జెట్ సంపన్నులకు కొమ్ముకాసేలా ఉందని అన్నారు

# జిల్లాలో విమానాశ్రయం మైనింగ్ యూనివర్సిటీకి నిధులేవీ

**వ్యవసాయ, ఉపాధి రంగాలకు కోత విధించి బడ్జెట్లో తీరని అన్యాయంసంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01.** కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో ఉన్న విమానాశ్రయం నిర్మాణంకోసం అదేవిధంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కోసం కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం జిల్లా ప్రజలను నిరాశకు గురిచేసిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ సాబీర్ పాషా స్పందిస్తూ వ్యవసాయ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలను పూర్తిగా బడ్జెట్లో పూర్తిగా విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిరాశకు గురిచేశారన్నారు. గత ఏడాదికంటే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోసం కేటాయించే నిధుల్లో కోతలు విధించడమేంటని ప్రశ్నించారు. మధ్యతరగతి వర్గాల ఆర్థిక



భారాన్ని తగ్గించే విధంగా ఆదాయపన్ను విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్న కేంద్రం అందుకు నిధులు కేటాయించలేదని, విభజన హామీల ఊసెత్తలేదని, హైదరాబాద్ రీజనల్ రింగు రోడ్డు, మూసి నది ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి వాటికి కేంద్రం నిధులు కేటాయించకుండా తెలంగాణా రాష్ట్రానికి అన్యాయం చేశారని, నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్, ధనికులు, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాసే బడ్జెట్ సాబీర్ పాషావిమర్శించారు.

# దివ్యాంగులకు సబ్సిడీ లోన్ గడువు పొడిగింపు

**శీమతి జే.ఎం. స్వర్ణలత లెనినా, జిల్లా సంక్షేమ అధికారి**

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 01.** కొత్తగూడెం :దివ్యాంగులకు సబ్సిడీ లోన్స్ దరఖాస్తు ఆన్ లైన్ ద్వారా స్వీకరించుట కొరకు దివ్యాంగులకు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను ఆర్థిక పునరావాస గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాలు 4 మునిసిపాలిటీలకు 100% రాయితీతో 50,000/- వేల చొప్పున, (మండలానికి మునిసిపాలిటికి ఒక యూనిట్ చొప్పున) మొత్తం 26 యూనిట్లకు గాను పూర్తి సబ్సిడీ ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని, దరఖాస్తు తేదీని ఈ నెల 12 ఫిబ్రవరి 2025 వరకు పొడగించడం జరిగింది.కావున అర్హులైన దివ్యాంగులు వెబ్



పథకం (ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం) ద్వారా స్వయం ఉపాధి, పునరావాసం, చేతి వృత్తులు కుటీర పరిశ్రమలు పెట్టుకొనుటకు సైట్ నందు దరఖాస్తు చేసుకొనవలసినదిగా శ్రీమతి జే.ఎం. స్వర్ణలత లెనినా, జిల్లా సంక్షేమ అధికారి పత్రిక ప్రకటన ద్వారా తెలియచేశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పుల్లూరు గ్రామం లో జరుగుతున్న బండ జాతర చివరి రోజున ఉత్సవాల్లో పాల్గొన్న

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...





**సిద్దిపేట :** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం లో జరుగుతున్న బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ..ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన సుదర్శన నరసింహ మహా పూర్ణహుతి కార్యక్రమం లో పాల్గొన్నారు..ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు...పుల్లూరు బండ జాతర ఘనంగా జరిగింది...పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమన్వాహితం...పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనం తో పునీతం అయింది.... పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర 4కోట్ల తో పలు అభివృద్ధి చేశాం..పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహ స్వామి స్వయంగా వెలిశాడు...బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్ష ల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మింప జేశాము..35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్దరింప జేశాము...10 లక్షల రూపాయల తో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మింప చేశాము...బండ పై మంచినీటి సమస్య ను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయల తో మిషన్ భగీరథ పథకం లో భాగంగా 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకు ను నిర్మాణం చేసాము...50 లక్షల రూపాయల తో బండపై కళ్యాణ మండపం నిర్మించాము..సుమారు 20 లక్షల రూపాయల తో బండ పై సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చాము...మరో 8 లక్షల రూపాయల తో బండపై మినీ ట్యాంకు లు, పైప్ లైన్లు.. భక్తుల కోసం నల్లాలు ఏర్పాటు చేశామని చెప్పారు..బండపైకి సీసీ రోడ్డు గుండా సుమారు 10 లక్షల రూపాయల తో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసాం..పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద సుమారు 15 లక్షల రూపాయల తో దేవాలయ స్వాగత తోరణం కమాన్ ఏర్పాటు చేసాము.. మరో 50 లక్షలు మంజూరు అయ్యాయని ఆ నిధులతో దేవాలయం కు వచ్చేభక్తుల సౌకర్యం కోసం ధర్మ శాలలు నిర్మింప చేస్తాము...అదేవిదంగా మరో కొన్ని ధర్మ సత్రాలకు టీటీడీ కి ప్రతిపాదనలు పంపాము... భవిష్యత్ లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తాము..పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతాము..సిద్దిపేట జిల్లా లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో దాదాపు 70కోట్ల తో ఆలయాల అభివృద్ధి చేసుకున్నాం..శతాబ్దాల కాలం నాటి ఆలయాలకు దశాబ్ద కాలం లోనే పూర్వ వైభవాన్ని తెచ్చాము..గత ప్రభుత్వం లో సిద్దిపేట నియోజకవర్గం లో 15దేవాలయాల కు నిధులు మంజూరు చేసుకున్నాం...ప్రొసీడింగ్స్ ఇచ్చాము. కానీ నిధులు ఇవ్వడం లేదు... మంజూరు అయినా వాటి పనులు ప్రారంభించడం లేదు..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రం లో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం..ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినక ఒక్క దేవాలయం కు నిధులు మంజూరు చేయలే...జాతర కు వచ్చే భక్తులకు ఎంత తిప్పలు ఉండే ఒక బండి పోతే ఇంకో బండి పోక పొవు... నేనే ఎన్నో సార్లు ట్రాఫిక్ లో ఇరుక్కు పోయిన... రోడ్డు ను రెండు వరుసలుగా విస్తరణ చేసాం...పుల్లూరు గ్రామం నుండి.. బండ కింద నుండే రింగ్ రోడ్డు పోతుంది...కాళేశ్వరం జాలాతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పాను...స్వామి దయతో కాళేశ్వరం ప్రాజెక్టు తో పుల్లూరు బండ కింద నుండే స్వామి పాదాల చెంత నుండే రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి..కాలం తో పని లేదు... ఎల్ల కాలం నీళ్లు వస్తనే ఉంటాయి..గి కాలం లో నీళ్లు ఎప్పుడు అయినా చూసామా.. గత నాలుగు ఏళ్ల నుండి పుల్లూరు బండ కింద స్వామి పాదాల చెంత గోదావరి జలాలు తెచ్చాము...ప్రభుత్వం ఉన్నప్పుడు అయినా ప్రభుత్వం లేనప్పుడు అయినా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసింది... చేసేది మన బి ఆర్ఎస్‌పార్టీనె.. ప్రాంతంపచ్చగా, గావిరాజిల్లుతుంది...

# ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 01.** జూలూరుపాడు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జూలూరుపాడు మండల నాయకులు పి. పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాల్వంచ పట్టణ కేంద్రంలో ఈనెల 5-6 తేదీలల్లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహా సభలు విజయవంతం కై శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.పవన్ మాట్లాడుతూ. జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ హైస్కూల్ నాయకులు సాయి, కిరణ్, చరణ్, హర్ష, నందిని, అఖిల తదితరులు పాల్గొన్నారు.

విప్లవాభివందనలతో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)
రామ్ చరణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు 9573375531.

# లక్ష్మీదేవి పల్లి మండల పంచాయతీ కార్మికులకు అధికారులు వెంటనే స్పందించి వేతనాలు చెల్లించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 01.** లక్ష్మీదేవి పల్లి అందరికీ నమస్కారం ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ నుంచి విడిపోయిన 1)శ్రీనగర్ కాలనీ 2) అశోక్ నగర్ కాలనీ 3) ప్రశాంత్ నగర్ 4)లోతు వాగు 5)లక్ష్మీదేవిపల్లి మరియు 6)సంజయ్ నగర్ గ్రామపంచాయతీలో పనిచేయుచున్న వర్కర్స్ మరియు సిబ్బంది మీకు విన్నవించుకోనున్నది ఏమనగా గత 25 సంవత్సరాలు నుండి ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ నందు కార్మికులుగా సిబ్బందిగా వివిధ కేటగిరీలలో పనిచేయుచున్నాము మాకు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ సాధారణ నిధుల నుండి గత కొన్ని సంవత్సరాలుగా నెలవారి వేతనము చెల్లిస్తున్నారు ఇట్టి వేతనాలు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానంతో ఆమోదం పొంది కార్మికులకు ,వర్కర్స్ కు సిబ్బందికి చెల్లించడం జరుగుతుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలలో పనిచేసే సిబ్బందికి వేతనాలు చెల్లింపు విషయంలో గ్రామపంచాయతీ సాధారణ నిధులు జనరల్ ఫండ్ లేనందున ప్రభుత్వమే వీరికి రు9500/- చొప్పున ఒక్కొక్కరికి పంచాయతీ అకౌంట్లో వేయడం జరిగింది. మా ఇబ్బంది ఏమనగా మాకు తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు గత పది సంవత్సరాల క్రితమే వేతనముగా పొందడం జరిగి ఉన్నది రాష్ట్ర ప్రభుత్వం చిన్న పంచాయతీలలో పనిచేసే వర్కర్స్ యొక్క పనితనాన్ని దృష్టిలో ఉంచుకొని రు 9500/- చొప్పున గ్రామపంచాయతీ నిధులకు జీతాలు వేయడం జరిగింది. మా యొక్క గ్రామపంచాయతీలు పట్టణానికి అనుకొని ఉండటం వల్ల ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సుమారు 12 గంటల వరకు గ్రామపంచాయతీ కార్మికులు విశ్రాంతి లేకుండా పని చేయడం జరుగుతుంది అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం వాటా మరియు గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచి కలిపి ఒక్కొక్కరికి గతంలో ఇచ్చిన మాదిరిగానే జీతాలు ఇవ్వగ లారని మండల పంచాయతీ అధికారికి రెండు రోజుల క్రితమే మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఆయనను ఎటువంటి స్పందన లేకపోవడంతో గత్యంతరం లేక ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగడం జరిగింది ఈ జీతాలతో నేల గడపడం ఎలా స్కూల్ ఫీజులు, రేషన్ కిరాయి, వైద్య ఖర్చులు, కనీస అవసరాలకు ఎలా ఉపయోగపడతాయి మీరే పెద్ద మనసు చేసుకొని మా సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగలరు .కావున మా యందు దయ ఉంచి మా యొక్క సమస్యలను పూర్తిగా మాపై ఉన్నతాధికారుల నుండి వివరణ తీసుకొని మాకు సహకరించ గలరని ఆశిస్తున్నాము ఇట్లు ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ వర్కర్స్ కార్మికులు సిబ్బంది ,లక్ష్మీ దేవిపల్లి సిబ్బంది పాల్గొన్నారు

# శాలువాతో సన్మానించిన పాఠశాల కరస్పాండెంట్ హెరాల్డ్



**కోరుట్ల , జనవరి 31:** కోరుట్ల మండలంలోని మోహనరావు పేట గ్రామానికి చెందిన కరెంట్ లైన్ మెన్ గణతంత్ర దినోత్సవం రోజు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు తీసుకున్నందుకు రెయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ హెరాల్డ్ బోద్దూరి ఆర్మూర్ శేఖర్ ను మెడలో పూల దండ వేసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ నాకు అవార్డు వచ్చినందుకు ఆనందంగా ఉందని, గ్రామంలోని రెయిన్ బో పాఠశాల యాజమాన్యం నాకు సన్మానం చేసినందుకు నా వృత్తి మీద మరింత బాధ్యతా పెరిగిందన్నారు. అనంతరం కరస్పాండెంట్ హెరాల్డ్ మాట్లాడుతూ వృత్తిలో నిబద్ధత ఉంటే అవార్డులూ వాటంతటవే వస్తాయని దీనికి నిదర్శనం శేఖర్ అని అన్నారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ బొద్దూరి సుహాసిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయిలో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 1:** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదు లోని అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఎలక్యూషన్ పోటీలలో మండపల్లి మోడల్ స్కూల్ 9 వ తరగతి విద్యార్థి కె. మణి తేజ ప్రతిభ కనబరిచి( %ాజజు=% ) డైరెక్టర్ జి రమేష్ గారిచే ప్రశంసా పత్రం మెమెంటో మరియు క్యాష్ ప్రైస్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఈరోజు పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య రాజు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మామిండ్ల విట్టల్. వైస్ ప్రిన్సిపాల్ వేముల మురళి. ఆంగ్ల ఉపాధ్యాయులు శైలజ. భాను తేజ. మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేకే మహేందర్ రెడ్డి



**తంగాళ్ళపల్లి ఫిబ్రవరి 1:** తంగాళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డిజయంతి వేడుకల్లో పాల్గొని ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పెద్దూరు తిరుపతి ఎగుర్ల ప్రశాంత్ మునిగేలా రాజు పద్మశాలి సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**తంగాళ్ళపల్లి ఫిబ్రవరి 1:** రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగాళ్ళపల్లి మండలం,బద్దెనపల్లిలో సుతారి సంగం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంగం 3 వ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు మాట్లాడుతూ,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 10 సంవత్సరాలలో కార్మికుల 44 చట్టాలను ఎత్తివేసి,4 కోడ్ లుగా విభజించి, కనీస వేతనాలు అమలుచేయకుండా, పేరుతో కార్మికుల నడ్డి విరుస్తున్నారని,1996 లో కొట్లాడి తెచ్చుకున్న లేబర్ కార్డుల చట్టం,థంబ్ సిస్టం భవన తీసుకువచ్చి,కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,కార్మిక సంక్షేమ నిధిలో ఉన్న డబ్బులను ఇతరాలకు వాడకుండా కార్మికులకే చెందే విదంగా చూడాలని,55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని,పెండ్లికి 1 లక్ష ,డెలివరీ కి 50 వేలు, సహజమరణంకు 5 లక్షలు,ఆక్సిడెంట్ 10 లక్షల రూపాయలు సిస్టం రద్దుచేయాలని,పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సుతారిసంగం నాయకులు వెంకటేశం,బాలయ్య,రవి తదితర కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

# గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించిన హెచ్ఎం బండి ఉపేందర్



**తంగాళ్ళపల్లి ఫిబ్రవరి 1:** జెడ్ పి హెచ్ ఎస్ ఓబులాపూర్ పాఠశాలలో ప్రభుత్వం సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ రోజు పల్లీలు మరియు బొబ్బర్లతో గుడాలు పెట్టడం. జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన పోషకాలను అందిస్తూ విద్యార్థులను చదువులలో ప్రోతశిస్తున్నందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా హెచ్ఎం బండి ఉపేందర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. తిరుపతి, జి. శ్రీకాంత్, మరియు బూట్ల శ్రీనివాస్ మరియు ఎలిగేటి శ్రీనివాస్ మరియు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై దాడులు. అవగాహన సదస్సు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 1,** దహేగాం మండలంలోని మర్రిపల్లి, కల్వాడ, దేవులగూడ, కమ్మర్‌పల్లి గ్రామాల్లోని నాటుసారాయి స్థావరాలపై దాడులు నిర్వహించి (20) లీటర్ల నాటుసారాయిని స్వాదీనపరుచుకొని (5) కేసులు నమోదు చేసి (400) లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అనంతరం కాగజ్ నగర్ ఎక్సైజ్ సిఐ వి రవి ఆధ్వర్యంలో నాటు సారాయి, గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ దాడులలో ఆదిలాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు డి.గంగారెడ్డి, అక్బర్ హుస్సేన్, ఎస్సైలు ఐ.సురేష్, పి.రాజేశ్వర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన సీనియర్ అడ్వకేట్ డాక్టర్ సాయి ప్రసాద్



**హన్మకొండ జిల్లా: 1 ఫిబ్రవరి** హన్మకొండ జిల్లాలోని కోర్ట్ ప్రాంగణంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన సీనియర్ అడ్వకేట్ డాక్టర్ సాయి ప్రసాద్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చిలువేరు కర్ణాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ చెట్టబోయిన విద్యాసాగర్ అడ్వకేట్ మరియు న్యాయవాదులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాయి ప్రసాద్ మాట్లాడుతూ:ప్రతి ఒక్కరూ సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి వజ్రాయుధమని, సమాచార హక్కు చట్టం-2005 ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధిగా నిలిచి ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తుందని, నేటితరం యువతరాన్ని అవినీతి నిర్మూణాలలో భాగస్వాములను చేస్తూ, వారి యొక్క హక్కులను వారికి తెలియజేస్తూ నిరంతరం సమాజ సేవ కోసం పనిచేస్తున్న సహ చట్టం సొసైటీ సభ్యులను అభినందించారు అలాగే సహ చట్టం సభ్యులకు నిరంతరం తన యొక్క సలహాలు సూచనలు తెలియజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్, వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సుధాకర్, హన్మకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, నర్సంపేట అధ్యక్షులు విజేందర్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, పరకాల డివిజన్ అధ్యక్షులు అనిల్, ఆత్మకూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## కేసుల రాజీకి త్వరితగతిన చర్యలు చేపట్టండి



**పార్వతిపురం : ఫిబ్రవరి 01,** కోర్ట్ లో పెండింగ్ కేసులను రాజీ చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, బార్ అసోసియేషన్ సభ్యులను, లాయర్లకు రెండవ అదనపు జిల్లా జడ్జీ, మండల లీగల్ సర్వీ సెస్ అధ్యక్షులు ఎస్.దామోదరరావు సూచిం చారు. మార్చ్ 8వ తేదిన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి తీసుకునే చర్యలపై జిల్లా కోర్ట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంలో సివిల్, క్రిమినల్ కేసులు, మోటారు ప్రమాద పరిహార కేసులు అధిక మొత్తంలో రాజీ కుదిర్చేలా కృషి చేయాలని తెలిపారు. కోర్టులో ఎక్కువ కేసులు పెండింగ్ లో ఉండటం వల్ల కక్షిదారులు అర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల సాధ్యమైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జడ్జి అన్నారు. రాజీ చేయడం ద్వారా కక్షిదారులకు శ్రమ, ఖర్చుల నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జే. సౌమ్య జాస్ఫిన్, పార్వతీపురం పట్టణ పోలీస్ ఇన్ స్పెక్టర్ గోవింద, రూరల్ ఇన్స్పెక్టర్ సంతోషి కుమారి, గరుగుబిల్లి ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, హెడ్ కానిస్టేబుల్స్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొర్లె వెంకటరావు, లాయర్ ఎం.వెంకటరావు, ఎన్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోత్కపల్లి పోలీసుల దాడి



**ఓదెల : ఫిబ్రవరి 1 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ,పోత్కపల్లి గ్రామ శివారు మానేరు చెక్ డాం వద్ద కొంతమంది, వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మద గిన సమాచారంపై పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి, ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 9050/- వేల రూపాయలు, ఆరు మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకు న్నారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు. 1,పిట్టల ప్రశాంత్ 2,పిట్టల తిరుపతి3,దాసరి రాజు4,నోముల రవీందర్ రెడ్డి 5,ఎండి యూసఫ్ 6,రెడ్డి కుమారస్వామి7, పిట్టల శంకర్ పై అందరిదీ పోత్కపల్లి గ్రామం ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్,మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాల ం,ఆన్లైన్ బెట్టింగులు ,బహిరంగ ప్రదేశంలో జూదం,ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్ర మాలు ఎవ్వరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ, నెంబర్ 8712656514, కు సమా చారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఇట్టి రైడ్ లో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్,తొ పాటు హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్ మురహరి,అశోక్, శివశంకర్, రాము, హరీష్ లు పాల్గొన్నారు.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల గోడ పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర




**పార్వతీపురం :ఫిబ్రవరి 01.** పార్వతీపురంలో మార్చి 23వ తేదీన నిర్వహించనున్న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పో టీల గోడపత్రికలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర క్యా ంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. యు వత శారీరక దారుణ్యం, ఆరోగ్యం కోసం జిమ్ము లో సాధన చేయడం మంచి అలవాటుని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయా లని ఎమ్మెల్యే సూచించారు. పోటీలు విజయవంతం అయ్యేందుకు అంతా సహకరించాలని ఎమ్మె ల్యే కోరారు.పోటీలకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందిని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు, యువత పాల్గొన్నారు

## తడ్కల్ లో ఘనంగా మార్కండేయుని జయంతి వేడుకలు శివ నామస్మరణతో మృత్యువును జయించిన మార్కండేయ మహర్షి



**సంగారెడ్డి,కంగ్టి,పిబ్రవరి 01 :**సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని శ్రీ మార్కం డేయ మందిరంలో మార్కండేయ జయంతి సందర్భంగా శని వా రం పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో వేద పండితులచే ప్రత్యేక అభిషేక పూజలు చేసి ధూప దీప నైవిద్యాలు సమర్పించి మంగళ నిరంజనాలు అర్పించారు.ఈ సందర్భంగా వేద పండి తులు మాట్లాడుతూ మృకండ మహర్షి సార్థక నామదేయుడు.ఆయన తపస్సులో లీనమై నిశ్చలుడై ఉన్న సమయంలో ఆయన శిల వలె ఉండడం వల్ల మృగములు వచ్చి తమ కండుయాన్ని (దురద పోవడానికి జంతువులు రాళ్లకు శరీరాన్ని రాపిడిచేయడం) తీర్చుకొనేవి. మృగముల కండుయాన్ని తీర్చినవాడు కాబట్టి ఆయ నను మృకండ మహర్షి అని పిలిచేవారు.మరుద్వతి అనే మహా సాధ్వి ఆయన భార్య.వారికి ఉన్న ఏకైక లోటు సంతానం లేకపో వడం. పుత్రులు లేకపోతే పై లోకాలలో ఉన్నత గతులు ఉండవు అని భావించి వారణాశికి తపస్సు చేయడానికి సతీసమేతంగా బయలుదేరుతాడు మృకండ మహర్షి,వారణాశిలో రెండు లిం గాలు ప్రతిష్ఠించి,శివుడు గురించి ఘోర తపస్సు చేస్తారు. మహాదేవుడు తపస్సుకి మెచ్చి ప్రత్యక్షమై మృకండ మహర్షిని మరోమారు పరీక్ష చేయడానికి, సద్గుణుడై 16 ఏళ్ళు బ్రతికే పుత్రుడు కావాలా లేక దుర్గుణుడైన చిరంజీవి కావాలా అని ప్రశ్నించగా మృకండు మహర్షి సద్గుణుడైన 16 ఏళ్లు బ్రతికే పుత్రుడు చాలంటాడు. మహదేవుడు సంతోసించి పుత్రుడ్ని ఇచ్చాను అని పల్కి అదృశ్యమౌతాడు.మార్కండేయునికి సప్తర్షులు ఆశీర్వచనంమహాదేవుని మాటల ప్రకారం,మరుద్వతి గర్భవతి అయింది.9 నెలల తర్వాత దివ్య తేజస్సుతో ఒక కుమారుడు జన్మించాడు.మృకండ మహర్షి పుత్రుడు కావడంతో అతనికి 'మార్కండేయుడు'అని పేరు పెట్టారు.ఈ ప్రదేశం ఇప్పుడు (మార్కెండయ పురం) మార్కొండపాడు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.లో ఉంది.7 సంవత్సరాల 3 నెలలు పూర్తయిన వెంటనే మార్కండేయుడికి ఉపనయనం చేశారు. ఇలా రోజులు గడుస్తుండగా ఒకరోజు సప్తఋషుల మృకండ మహర్షి దర్శ నానికి వచ్చారు. మార్కండేయుడు ఏడుగురు ఋషులకు నమస్కరించాడు. నమస్కరించిన మార్కండేయునికి వెంటనే, ఏడు గురు ఋషులు చిరంజీవ అని దీవించారు.మృకండ మహర్షి అది విని, తన కొడుకు నిజంగా అమరుడవుతాడా అని అడిగాడు ఏడుగురు ఋషులు మృకండ మహర్షి,మధ్య జరిగిన సంభాషణను శివుని దివ్యదృష్టితో గ్రహించారు. మార్కండేయుడిని బ్రహ్మ వద్దకు తీసుకెళ్లి కుడా చిరంజీవిగా అనుగ్రహిస్తారు.ఆ తరువాత, దివ్యదృష్టితో,మృకండ మహర్షి,శివుని మధ్య ఏమి జరిగిందో తెలుసుకుని, మార్కండేయుడిని నిరంతరం శివుడిని పూజించమని కోరాడు బ్రహ్మ కూడా శివుని కోసం తపస్సు చేసి మార్కండేయుడిని అమరుడిని చేయమని కోరాడు.నారదుడు యముడిని మార్కండేయుడిని కలవడంమృకండ మహర్షికి శివునికి మధ్య జరిగిన సంవాదాన్ని సప్తఋషులు బ్రహ్మ పలికిన ఆశీర్వచనాలు గురించి నారదుడు యముడుకి చెప్పి 16 ఏళ్ళు నిండిన వెంటనే మార్కండేయుని ప్రాణాలు తీయ్యకపోతే ప్రపంచానికి యమడి భయం పోతుందని చెప్పి మార్కండేయుని దగ్గరకు వెళ్తాడు. నారదుడు మార్కండేయునికి నిరంతర శివారాధన చెయ్యమని చెప్తాడు.మార్కండేయుడు చిరంజీవి అవడంవిష్ణువునుపూజిస్తున్న మార్కండేయుడు16 సంవత్సరాలు నిండిన రోజు యముడు తన కింకరులను మార్కండేయుడి ప్రాణాలు తీసుకొని రమ్మని పంపుతాడు. యమకింకరులు మార్కండేయుడి తేజస్సు చూసి మార్కండేయుడి ప్రాణాలు తేవడం తమవల్ల కాదు అని యముడికి చెబుతారు. వెంటనే యముడు తన దున్నపోతుమీద మార్కండేయుడి ప్రాణాలు తీయడానికి బయలుదేరతాడు. యముడు వచ్చేటప్పటికి మార్కండేయుడు అకుంఠిత భక్తితో శివారాధన చేస్తున్నాడు. యముడు తన యమపాశాన్ని విసిరేటప్పటికి మార్కండేయుడు శివలింగాన్ని కౌగలించుకొని శివామహాదేవా కాపాడు అని మార్కండేయుడు అన్నవెంటనే శివలింగం నుంచి మహాదేవుడు ఉద్భవించి కాలరూపుడై యముడిపైకి వస్తాడు. దీన్ని చూసి యముడు భయపడిపోయి మహాదేవా క్షమించు కరుణించమంటాడు. శివుడు యముడ్ని క్షమించి మార్కండేయునితో నాయనా చిరంజీవి! నువ్వు పుట్టినప్పటి నుంచి చిరాయుర్ధాయం కలవాడివి.నీ తండ్రి పుత్రుడిన్ని కోరుకోమన్నప్పుడు పుత్రుడ్ని ఇచ్చాను అని చెప్పాను కాని 16 ఏళ్ళు మాత్రమే బ్రతికే పుత్రుడ్ని ఇచ్చాను అనలేదు.ఇప్పటికి కూడా చిరంజీవిగా ఉన్నాడు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ దత్తు,ఉపాధ్యక్షులు ఒగ్గ మోహన్,గుర్రపు సత్యనారాయణ,డి రమేష్,ఒగ్గ రాములు,జి మణిక్,వెంకటేశం, సంతోష్,గడ్డపు మనోహర్,గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం



**మధిర :ఫిబ్రవరి 1** : మధిర మునిసిపాలిటీ లోని ఉప తపాలా కార్యాలయం లో ఉన్న శాశ్వత ఆధార నమోదు కేంద్రం ప్రస్తుత పరిస్థితి. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగింది. కానీ తూతూ మంత్రంగా కొన్ని రోజులు పనిచేయటం, ఎక్కువ రోజులు పని చేయకపోవడం మధిరలో నెలకొన్న పరిస్థితి. ఎంతో దూరం నుండి కష్టపడి వచ్చి తీరా ఆధార కేంద్రం వద్దకు రాగానే పనిచేయటం లేదు అనే చెప్పిన మాట విని ప్రజలు బిత్తర పోతున్నారు. పోస్ట్ ఆఫీస్ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉంది అక్కడికి వెళ్తే పని అయిపోతుందని ఒక దృఢ సంకల్పంతో ప్రజలు పోస్ట్ ఆఫీస్ లకు చేరుకుంటారు.కానీ ఇక్కడకు చేరిన తర్వాత వారు చెప్పిన మాటలు వింటే చాలా బాధ కలుగుతుంది. సంబంధిత అధికారులను వివరణ కోరగా సిస్టంలో టెక్నికల్ ఇష్యూ వచ్చిందని, తమపై అధికారులకు తెలియపరచడం జరిగిందని, వారు హైదరాబాదులోని పోస్టల్ అధికారులకు తెలియపరచడం అయినదని, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా వారికి తెలియజేయడం జరిగిందని, త్వరలోనే ప్రాబ్లం సాల్వ్ అవుతుందని వివరణ ఇవ్వటం జరిగింది. ఆ టెక్నికల్ ఇష్యూ నీ వెంటనే సరి చేయించవలసిందిగా ప్రజలు సంబంధిత అధికారులను ప్రార్థిస్తున్నారు.

## ప్రముఖులచే ఆర్టిఐ లైవ్ -నిఘా న్యూస్, సమాచార హక్కు రక్షణ చట్టం 2005 క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం జిల్లా, ముదిగొండ: ఫిబ్రవరి 01,** :ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మండల ప్రజా పరిషత్ సూపర్డెంట్, ముదిగొండ తహసిల్దార్ కార్యాల యం,వైద్యాధికారి, అసిస్టెంట్ ఇంజనీర్ , పంచాయతీ కార్యదర్శి లచే నూతన సంవత్సర 2025 సమాచార హక్కు రక్షణ చట్టం 2005, ఆర్టిఐ లైవ్ ఆర్టిఐ నిఘా డిజిటల్ న్యూస్ క్యాలెండర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు - చానళ్లు సమాజంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ప్రపంచ వ్యాప్తమైన సమాచారాన్ని ప్రజలకు అంది స్తూ, సామాజిక ఆర్థిక,రాజకీయ ,సాంస్కృతిక, క్రీడాంశాలను ప్రజలకు చేరువ చేస్తూ చైతన్య వంతులుగా తీర్చిదిద్దే సాధనాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఇతర సంవత్సరం నుండి సమాచారాన్ని సేకరించి, అవినీతి రహిత సమాజాన్ని సృష్టించడమే సమాచార చట్టం లక్ష్యం అన్నారు.అధికారులు, నాయకులు పారదర్శకత - జవాబుదారి తనంతో పని చేయాలన్నారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించిన జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 1,** కాగజ్ నగర్ పట్టణం లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పాఠశాల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలగురించి తెలిపారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ తీసుకోవలసిన పోషక పదార్థాల గురించి వివరించారు.ఈ కార్యమంలో డాక్టర్ సాయి కిరణ్, డెంటిస్ట్ డాక్టర్ కీర్తి, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు, పాఠశాల ప్రభంధకారిణి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మెగా ప్లేస్మెంట్స్ డ్రైవ్

### ప్రతి సంవత్సర మెగా జాబ్ మేళా లు నిర్వహిస్తున్నాం

**మెగా జాబ్ మేళ లు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి**


**మిడ్స్ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ సెక్రెటరీ మధిర ప్రీతి రెడ్డి, వైస్ చైర్మన్ మధుర గౌతంరెడ్డి**



**చిలుకూరు : ఫిబ్రవరి 1,** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల ంలోని సీతారాంపురం గ్రామ సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినార్జన్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ ప్లేస్మెంట్లో ఏడు మల్టీ నేషనల్ కంపెనీలు జెకె టైర్స్, టీవీఎస్ బ్రొక్స్ ఇండియా, మైల్, గెస్టాంఫ్, ఐచర్, రాయల్ ఎన్ఫీల్డ్, పాస్వర్టేక్ కంపెనీల హెచ్ఆర్ టీం సభ్యులు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగింది. ఈ మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ కు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుండి వివిధ ఇంజనీరింగ్ కాలేజీ ల విద్యార్థులు సుమారుగా ఎనిమిది వందల మంది హాజరు కావడం జరిగింది. ఈ మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ లో 327 మంది విద్యార్థులను వివిధ కంపెనీలకు ఎంపిక చేయడం జరిగిందని కంపెనీ ప్రతిని ధులు తెలియజేశారు. మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ కి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ మరియు సెక్రటరీ మధిర ప్రీతి రెడ్డి, వైస్ చైర్మన్ మధుర గౌతంరెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిత్రా కేశ వరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ నర్సిరెడ్డి, కాలేజీ అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు విద్యా ర్థులను అభినందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాలేజీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం మెగా జాబిమేళ లు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ కంపెనీలకు విద్యార్థులు ఎంపిక కావడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మీ యొక్క లక్ష్యాలను, ఆశయాలను సాధించుకొని జీవితంలో స్థిరపడాలని విద్యార్థులను కోరారు.

## జిల్లాలో ప్రభుత్వ భూములను కబ్జాచేసుకున్న వారిపై, అనుమతులు లేకుండాఇండ్లు అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వాటిని కూల్చి వేయాలని

**డి ఆర్ ఓ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ పిర్యాదు**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 01,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అన్ని మండలం కేంద్రాలలో, పలు గ్రామాల్లో, జీపీలలో ప్రభుత్వ భూములు కబ్జా లు చేస్తూ ఇష్టనుసారంగా ఇండ్లు నిర్మాణాలు చేపట్టుతున్నారని, కూల్చి వేయాలని .డి ఆర్ ఓ కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ కమిటీ అధ్యక్షులు గోడిసెలాకార్తీక్ కమిటీ సభ్యులు పిర్యాదు చేసారు, అదేవిదంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి వెంచర్లు వేసి అమ్ముకుంటుఅమాయకులను మోసం చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జాచేస్తున్న వారిపై ఇండ్లు నిర్మిస్తున్నవి కూల్చి వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శిదుర్గం దినకర్,గేడం, టికనంద్ జిల్లా అధ్యక్షులు,జిల్లా కన్వీనర్ చాపిడి శ్రావణి. తదితరులు పాల్గొన్నారు.

## అమరావది యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు :ఫిబ్రవరి 1** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం శాకాజిపురం గ్రామం లో అమరావది యాదయ్య ఆత్మీయ దిన సందర్భంగా గుర్రం పోడు మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అమరావది కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, పాల్గొని బిక్షమయ్య, కొండల్, రమేష్, రాము, ఇస్తారు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

### కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్



**మహా మానుకోట :**మానుకోట జిల్లాలో దైవ కృపా అనాథ పిల్లలకు వారం రోజులు కింద మాట ఇచ్చారు. శనివారం తన ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న డాక్టర్ వివేక్. పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తన వంతుగా 50 కింటాల బియ్యాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా మూడు నెలలు టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ వివేక్. ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. అనాథ పిల్లలతో కలిసి భోజనం చేసి వారికి తో రెండు గంటలపాటు గడపడం జరిగింది. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఎన్ని జన్మలెత్తినా మీకు సహాయం చేసే గుణం నాకు దేవుడు ప్రసాదించాలని కోరుకుంటా..!. నేను బతికున్నంత కాలం అనాథ పిల్లలకు అండగా ఉంటా. ఈరోజు నుంచి మీరు నా కుటుంబ సభ్యులు, అదేవిధంగా ఉచిత టైలరింగ్ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వంతో మాట్లాడి, టైలరింగ్ నేర్చుకున్న వారితో ఆన్లైన్ చేపించి కుట్టుమిషన్లు వచ్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎంత కష్టకాలంలోనైనా అనాథ పిల్లల్ని తక్కువ చేర్చుకొని సేవ చేస్తున్న బానోత్ లోకేష్ ని అభినందించి, శాలువాతో సన్మానించారు. దైవ కృప అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు బానోత్ లోకేష్ మాట్లాడుతూ ఆపదలో ఆపద్బాంధవుడు, జనహృదయనేత డాక్టర్ వివేక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ ని ఉచితంగా టైలరింగ్ నేర్చుకున్న మహిళలు మరియు దైవ కృప అనాథ పిల్లల ఆశ్రమ వ్యవస్థాపకులు బానోతు లోకేష్ లు కలిసి సన్మానించారు.

## కేంద్ర బృందం సభ్యులు డాక్టర్ కవిత, శక్తి మాల్విక షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన బృందం




**షాద్ నగర్ ఫిబ్రవరి01:**శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని కేంద్ర బృందం సభ్యులు ఆకస్మికంగా పరిశీలించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) ఆధ్వర్యంలో నడిచే కార్యక్రమాల గురించి కేంద్ర బృందం ఆరా తీసింది. స్థానిక వైద్యులు, సిబ్బంది, రోగులతో వారు మాట్లాడి పలు విషయాలు సేకరించారు. ముఖ్యంగా జాతీయ కుష్టు నిర్మూలన, క్షయ, జాతీయ బోదకాల నివారణ, మలేరియా కార్యక్రమం గురించి వివరాలను సేకరించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మాధవి తదితర వైద్యుల ద్వారా రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో థియేటర్, ఆయా వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, ఓపి సేవలు, దయాలసిస్ కేంద్రాలను కేంద్ర బృందం పరిశీలించింది. వైద్యాధికారులు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ అరవింద్ తదితరులను కేంద్ర బృందం పలు ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మేనేజ్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సిస్టంకు సంబంధించి వివరాలు సేకరించారు. తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన కేంద్ర నిధులు వెంటనే విడుదల అయ్యేలా చూస్తామని

ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ప్రోగ్రాం అధికారి అక్రమ్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, వైద్యులు మాధవి విజయకుమార్ అరవింద సుప్రజ రాఘవేందర్ ఆంజనేయులు హర్షిత పుష్పాంజలి ఫార్మసిస్ట్ సునీత నర్సింగ్ సూపర్ ఇండియన్స్ హేమలత భారతి విజయలక్ష్మి నందకిషోర్ వినీత అన్వర్ శ్రీశైలం రవికుమార్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ప్రకటించారు



**తేదీ, ఫిబ్రవరి, 01, 2025 :**ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి నీ ఏఐసీసీ ప్రకటించిన సందర్భంగా ఈ రోజు భైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాల ఉపాధ్యాయులు పట్టణంలోని పలు కూడళ్లలో టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఏఐసిసి కి మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి పీసీసీ అధ్య క్షులకు భైంసా పట్టణ అల్ఫోర్స్ ఉపాధ్యాయులు తరపున ప్రత్యేక ధన్య వాదాలు తెలియ జేశారు.

## బుగ్గోనిగూడ శివాలయం 2వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి



**,షాద్ నగర్ ఫిబ్రవరి01:**రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని బుగ్గోనిగూడ గ్రామంలో కాశీ అన్నపూర్ణ సామెత విశ్వేశ్వర స్వామి దేవాలయ 2వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో షాద్ నగర్ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ ప్రజలతో కలిసి అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, నరప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ ,మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్ , గ్రామ ప్రజలు బుగ్గ సములయ్య , బుగ్గ శ్రవణ్ , బుగ్గ నర్సింహా , మాజీ సిగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య ,మంకల శ్రీశైలం ,ఆవుల శివ , సములయ్యా ,తాజా మాజీ వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్ , గుండాల వేణుగోపాల్ , పబ్బే శ్రీశైలం , రవితేజ , లెంకపోతుల రవి గౌడ్ , నందిగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి , మరియు నాయకులు , గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా విధులు నిర్వర్తించాలి

### సింగరేణి కార్పొరేట్ సివిల్ అధికారి పి.రాజశేఖర్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రతీకార్మి కుడు తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సింగరేణి డివైజియం కార్పొరేట్ సివిల్ అధికారి పి.రాజశేఖర్ అన్నారు. కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తిలోని సివిక్ విభాగంలో కాంటాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న సాంబయ్య అనే కార్మికుడి పదవి విరమణ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో శనివారం సింగరేణి సివిల్ విభాగం ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ డివైజియం సివిల్ రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ సాంబయ్య 20 సంవత్సరాల కాలంలో బాధ్యతా యుతంగా విధులు నిర్వహించారని అందరితో కలిసిమెలిసి పని చేశాడని తోటి కార్మికులతో అధికారులతో గౌరవంగా ఉన్నాడని కొనియాడారు. సాంబయ్య లాగా ప్రతీ కార్మికుడు కూడా క్రమశిక్షణ నిబద్ధతతో తమకు అప్పగించిన విధులను చేయడమే సాంబయ్యకు ఇస్తున్న పదవీ విరమణ కానుకగా భావించాలన్నారు.ఏకార్మికుడికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన తన దృష్టికి తేవాలని ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో అండగా ఉంటానని కార్మికుల యొక్క సమస్యలను పరిష్క రించడంలో ముందుంటా అని పేర్కొన్నారు. కార్మికులు కూడా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ప్రమాదాలు జరగకుండా తమకు కేటాయించిన పలను నిర్వహించాలని అన్నారు. కాంట్రాక్టర్లు విధిగా ఏడో తారీఖు లోపు ప్రతి కార్మికుడికి వేతనాలు చెల్లించాలని కార్మికులకు అన్ని రక్షణ సదుపాయాలు కల్పించాలన్నారు. ఇలా సింగరేణి ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికుల్ని పదవి విరమణ సందర్భంగా సన్మానించుకోవడం మంచి పరిణామం అని సింగరేణిలో ఇప్పటివరకు ఇలా ఎక్కడ సింగరేణి ఆధ్వర్యంలో సన్మానిం చుకోవడం జరగలేదని దీనిని కొనసాగించాలని ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని డీజీఎం సివిల్ పి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు సాంబశివ రావు( జెటిఓ)ఎస్కే కాజా కాంట్రాక్టర్లు శ్రీనివాస్ రమేష్ కాంట్రాక్ట్ సూపర్వైజర్లు బంగారి లక్ష్మణ్ ఎస్కే గౌస్ పాషా ఐ ఎఫ్ టి యు నాయకులు ఎన్.సంజీవ్ నాగలక్ష్మి సంధ్య కళ్యాణి కృష్ణ నరసింహ భగవాన్ రామకృష్ణ పోశం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి



**తేదీ, ఫిబ్రవరి 01, 2024, నిర్మల్:** పట్టణంలోనే కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుంచి నోటిఫికేషన్ అమలులోకి వస్తుందని తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహారణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ వీడి యో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశం మం దిరం నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండా లా న్నారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కు మార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్య వేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు సంవత్సరాలలో ఆదర్శ పాఠశాల అంటే ఇలా ఉండాలి అనే విధంగా తయారు చేస్తా..!

### కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్



**:-మహబూబాబాద్** :మానుకోట జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతరం శివారు మోడల్ స్కూల్ ను సందర్శించిన కిసాన్ పరివార్ సీ.ఈ.వో డాక్టర్ వివేక్ ప్రిన్సిపల్ ఉపేందర్ రావు తో కలిసి క్లాస్ రూమ్ లను పరిశీలించారు. స్కూల్లో ఉన్న సమస్య లను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. కిసాన్ పరివార్ సి ఈ ఓ డాక్టర్ వివేక్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు పౌరులు అని, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు కోరడం జరిగింది. విద్యార్థుల క్రీడల కోసం గ్రౌండ్ ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన హారికా అనే అమ్మాయి కి డైట్ చార్జీల నిమిత్తం 18 వేల రూపాయలు నేరుగా ఇవ్వడం జరిగింది. మిగిలిన 18 వేలు రానున్న 6 నెలలో ఇస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. రానున్న రెండు సంవత్సరాలలో తెలంగాణ మోడల్ స్కూలుని రోల్ మోడల్ గా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హారిక అనే అమ్మాయి మాట్లాడుతూ మీరు చేసిన సహాయానికి ధన్యవాదాలు సర్, మిమ్మల్ని జీవితాంతం గుర్తుంచుకుంటాను, మీరు చేసిన సహాయం నేను భవిష్యత్తులో ఎదగడానికి స్ఫూర్తినిచ్చారు. మీరు ఇచ్చిన సహాయం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, మా గురువుల ప్రేమని రాష్ట్రస్థాయిలో, దేశ స్థాయిలో నిలబెట్టి వారికి మంచి పేరు తెచ్చి పెడతాను అని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.ఉపేందర్ రావు, ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ గొడుగు శ్రీను, కిసాన్ పరివార్ మండల కోఆర్డినేటర్లు శివవర్మ నాయక్, విష్ణు నాయక్, వెంకన్న, గణేష్ రవి, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వై.రాధా, ఒకేషనల్ ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి జిల్లా వైద్యాధికారి మురళీధర్



**తొర్రూరు :**బాలల హక్కులను ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి గుండాల మురళీధర్ అన్నారు.చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో 'బాలల భద్రత- సామాజిక బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఫోరం జిల్లా అధ్యక్షులు దొనికెన కుమారస్వామి అధ్యక్షత వహించగా తస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తో కలిసి డిఎంహెచ్ఓ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు కృషి చేయాలి అన్నారు. బాల్యం బలంగా, ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికు లుగా మారుతున్నారని, అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ సేవలు అభినందనీయం



**తొర్రూరు :**మహబూబాబాద్ జిల్లా గోపా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ సేవలు అభినందనీయమని తొర్రూరు,కంటయపాలెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,కొండం జనార్ధన్ లు అన్నారు.శనివారం కుర్ర శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయా పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు గోపా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్,మండల అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య గౌడ్ తో కలిసి కుర్ర శ్రీనివాస్ గౌడ్ పిల్లలకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 50వ జన్మదినం జరుపుకుంటున్న కుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు మంచి పేరును తెచ్చి పెట్టాలన్నారు. ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదువుకొని పరీక్షను నిర్భయంగా రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎస్పిఎస్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సంఘ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకన్న గౌడ్, కోశాధికారి రావుల శోభన్ బాబు గౌడ్, కంఠమహేశ్వర సంఘ గౌరవ అధ్యక్షులు రావుల యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు వీరస్వామి, పి.వెంకటేశ్వర్లు, యాదవ రెడ్డి, ఎ.జ్యోతి, కె.జ్యోతి, కొల్లూరి అశోక్,సుధాకర్, రెహమాన్, మద్ది లింగమూర్తి ,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఏ.బీ

**అమరావతి,ఫిబ్రవరి1:** ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శనివారం జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం.. ఏబీ వెంకటేశ్వరరావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. అందులో భాగంగా ఆయనను రెండుసార్లు సస్పెండ్ చేసింది. ఒకసారి ఆయన న్యాయస్థానంకు వెళ్లి.. ఊరట పొందారు. మరో సారి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి ఊరట పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు రిటైర్మెంట్ సమయంలో ఆయనకు పోస్టింగ్ సైతం ఇవ్వలేదు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ క్రమంలో రిటైర్మెంట్ అయ్యే ఒక్క రోజు ముందు ఆయన పోస్టింగ్ పొందారు.

# ఫైనల్లో మనమ్మాయిలుఅండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో భారత

కౌలాలంపూర్ : అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో భారత అమ్మాయిల నుంచి మరో ఆల్‌రౌండ్ ప్రదర్శన. తొలుత స్పిన్నర్లు ప్రత్యర్థిని తిప్పేయగా, స్వల్ప లక్ష్యాన్ని భారత్ సునాయాసంగా ఛేదించింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ తొమ్మిది వికెట్లతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసి మెగా టోర్నీ ఫైనల్‌కు చేరింది. ఆదివారం జరిగే తుది పోరులో దక్షిణాఫ్రికాను ఎదుర్కొంటుంది. భారత బౌలర్లు పరునిక సిసోడియా (3/21), వైష్ణవీ శర్మ (3/23), ఆయుషీ శుక్లా (2/21) స్పిన్‌కు విలవిలలాడిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 113/8 స్కోరుకే పరిమితమైంది. పెరిన్ (45), నోర్‌గ్రోవ్ (30) మాత్రమే రాణించారు. ఇక..ఓపెనర్లు కమలిని (50 బంతుల్లో 8 ఫోర్లతో 56 నాటౌట్), త్రిష (29 బంతుల్లో 5 ఫోర్లతో 35) మెరవడంతో ఛేదనను భారత్ 15 ఓవర్లలో 117/1 స్కోరుతో పూర్తి చేసి విజయం అందుకుంది. సిసోడియా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది.కమిలిని, త్రిష దూకుడు: ఓపెనర్లు కమిలిని,



త్రిష ధనాధన్ బ్యాటింగ్‌తో ఛేదనను భారత్ ధాటిగా ఆరంభించింది. దాంతో పవర్ ప్లేలో 44/0తో నిలిచింది. తెలుగు బ్యాటర్ త్రిష మైదానానికి ఇరువైపులా షాట్లతో అలరించింది. ఈ జోడీయే మ్యాచ్‌ను ముగిస్తుందనుకున్న దశలో..త్రిషను స్పిన్నర్ బ్రెట్ బౌల్డ్ చేసింది. దాంతో 60 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే కమలిని కూడా అవుటయ్యేదే. ఆమె కొట్టిన షాట్‌ను ఇంగ్లండ్ కెప్టెన్ అబిగేల్ కవర్స్‌లో పట్టేసింది. కానీ డైవింగ్ చేసి అందుకొనే క్రమంలో ఆమె చేయి నేలను తాకింది. దాంతో మూడో అంపైర్ నాటౌట్‌గా ప్రకటించడంతో కమలిని ఊపిరి పీల్చుకుంది. అనంతరం సనిక (11 నాటౌట్) జతగా కమిలినీ రెండో వికెట్‌కు అభేద్యంగా 57 పరుగులు జత చేసి జట్టును విజయ తీరాలకు చేర్చింది.సంక్షిప్త స్కోర్లుఇంగ్లండ్: 20 ఓవర్లలో 113/8 (పెరిన్ 45, పరునిక 3/21, వైష్ణవి 3/23)బీ భారత్: 15 ఓవర్లలో 117/1 (కమలిని 56 నాటౌట్, త్రిష 35).దక్షిణాఫ్రికా తొలిసారితొలి సెమీస్‌లో ఆసీస్‌పై నెగ్గిన సఫారీలు తొలిసారి టైటిల్ ఫైట్‌కు చేరారు. మొదట ఆస్ట్రేలియా 20 ఓవర్లలో చేసింది.

# అదిరే ఆటతో.. సిరీస్ వశం

**పుణె:** స్వదేశంలో భారత్ జైత్రయాత్ర సాగిస్తోంది. టీ20 ఫార్మాట్‌లో మరే జట్టుకూ సాధ్యంకాని రీతిలో వరుసగా 17వ సిరీసను చేజిక్కించుకుంది. శుక్రవారం ఇంగ్లండ్‌తో ఉత్కంఠగా సాగిన నాలుగో టీ20లో భారత్ 15 పరుగులతో నెగ్గింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విశేషంగా రాణించిన సూర్య సేన 3-1 తేడాతో మరో మ్యాచ్ ఉండగానే సిరీసను వశం చేసుకుంది. 2019 నుంచి టీమిండియా సొంత గడ్డపై టీ20 ఫార్మాట్‌లో ద్వైపాక్షిక సిరీస్‌ను ఓడిపోలేదు. ముందుగా భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా (30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 53), శివమ్ దూబే (34 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 53) అర్ధసెంచరీలు సాధించగా.. అభిషేక్ (29), రింకూ సింగ్ (30) సహకరించారు. సకీబ్‌కు 3, ఒవర్టన్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో ఇంగ్లండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకు ఆలౌటైంది. బ్రూక్ (51), డకెట్ (39), సాల్ట్ (23) మాత్రమే రాణించారు. దూబే స్థానంలో కంకషన్ సబ్‌గా అరంగేట్రం చేసిన పేసర్ హర్షిత్ రాణా 3 వికెట్లతో అదరగొట్టాడు. అలాగే బిష్ణోయ్‌కు 3, వరుణ్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా దూబే నిలిచాడు.ఆరంభం బాగున్నా..: 182 పరుగుల ఛేదనలో ఓపెనర్లు డకెట్, సాల్ట్‌ల దూకుడుతో ఇంగ్లండ్ పవర్‌ప్లేలోనే



62 రన్స్ సాధించింది. కానీ మధ్య ఓవర్లలో స్పిన్నర్లు పట్టు సాధించి ఇంగ్లండ్‌ను నేలకు దించారు. మొదట ఐదు రన్స్ తేడాతోనే మూడు వికెట్లు తీసి ఒత్తిడి పెంచారు. 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసిన బ్రూక్‌తో పాటు కార్స్ (0)ను 15వ ఓవర్‌లో వరుణ్ చక్రవర్తి పెవిలియన్‌కు చేర్చడంతో ఇక కోలుకోలేకపోయింది. మిగిలిన వికెట్లన్నీ టపటపా కోల్పోగా ఆఖరి ఓవర్‌లో సమీకరణం 19 రన్స్‌కు మారింది. అయితే ఇంగ్లండ్ 3 రన్స్ మాత్రమే చేసి ఆలౌటవడంతో భారత్ సంబరాల్లో మునిగింది.హార్దిక్-దూబే జోరుతో..: సిరీసలో తొలిసారి టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ హార్దిక్-దూబే జోరుతో 12/3 నుంచి 180ం స్కోరుతో ప్రత్యర్థికి సవాల్ విసరగలిగింది. పేసర్ సకీబ్ మహమూద్ తొలి బంతికే శాంసన్ (1) పనిబట్టగా.. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన తిలక్ వర్మ వచ్చీ రాగానే భారీ షాట్‌కు వెళ్లి గోల్డెన్ డకౌటయ్యాడు. అయితే ఆరో బంతికి కెప్టెన్ సూర్యను కూడా డకౌట్ చేయడంతో 12 పరుగుల వద్దే భారత్ కీలక మూడు వికెట్లు కోల్పోయింది. స్పిన్నర్ రషీద్ బంతి చేతబట్టి ఊపు మీదున్న అభిషేక్‌ను దెబ్బతీశాడు. దీంతో నాలుగో వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే రింకూ కూడా పెవిలియన్‌కు చేరగా జట్టు బాధ్యతను దూబే, హార్దిక్ తీసుకున్నారు. ఇద్దరూ చెరో ఎండ్‌లో భారీ షాట్లతో అలరించారు. 14వ ఓవర్‌లో దూబే 4,6.. 16వ ఓవర్‌లో హార్దిక్ 6,6తో స్కోరులో వేగం పెరిగింది. ఆ తర్వాత ఆర్చర్ ఓవర్‌లోనూ తను 6,4 బాదగా దూబే 4తో 17 రన్స్ సమకూరాయి. అటు హార్దిక్ మరో 6,4తో 27 బంతు ల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. అయితే భారీ షాట్‌కు వెళ్లి ఒవర్టన్‌కు చిక్కాడు. అప్పటికే ఆరో వికెట్‌కు 87 పరుగులు సమ కూరాయి. అటు దూబే సైతం 19వ ఓవర్‌లో రెండు ఫోర్లతో 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కానీ చివరి ఓవ ర్‌లో 3 వికెట్లు కోల్పోయిన భారత్ మూడు పరుగులే చేసింది.

# బడ్జెట్ ఎఫెక్ట్.. ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు..



రోజంతా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్న దేశీయ సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కారణంగా స్టాక్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. రోజంతా లాభ, నష్టాలతో దోబూచులాడి చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత నష్టాల బాట పట్టాయి. ఆ తర్వాత మళ్లీ తేరుకున్నాయి. శుక్రవారం ముగింపు (77, 500)తో పోల్చుకుంటే శనివారం ఉదయం 100 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభమయ్యే వరకు లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 400 పాయింట్లు లాభపడి 77, 899 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. అయితే బడ్జెట్ ప్రసంగం మొదలైన కొద్ది సేపటికి నష్టాల్లోకి జారుకుంది. గరిష్టం నుంచి ఏకంగా దాదాపు 900 పాయింట్లు కోల్పోయి 77, 006 వద్దకు చేరింది. ఆ తర్వాత కోలుకుంది. చివరకు 5 పాయింట్ల స్వల్ప లాభంతో 77, 505 వద్ద ముగిసింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 26 పాయింట్ల నష్టంతో 23, 482 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో అవెన్యూ సూపర్ మార్కెట్, హెచ్‌ఎఫ్‌సీఎల్, సీజీ కన్స్యూమర్, ట్రెంట్ షేర్లు లాభాలు ఆర్జించాయి. . ఎన్‌సీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ,మూటగట్టుకున్నాయి.

# ఒడిదొడుకుల మధ్య ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఫ్లాట్‌గా ముగిశాయి. శనివారం ఉదయం లాభాలతో ప్రారంభమైనా.. తిరిగి నష్టాల్లోకి పడిపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ స్వల్పంగా 5.39 పాయింట్లు లాభంతో 77,505.96 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 77,899.05 పాయింట్ల గరిష్టానికి చేరుకుని.. తిరిగి 77,006.47 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 26.25 పాయింట్ల లబ్ధితో 23,482.15 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఇంట్రా డే ట్రేడింగ్‌లో 23,632.45 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. తిరిగి 23,318.30 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది.బీఎస్ఈ-30లో జొమాటో ఏడు శాతానికి పైగా



లబ్ధి పొందగా, ఐటీసీ హోటల్స్, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టైటాన్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ తదితర స్టాక్స్ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్‌నష్టాలతో ముగిశాయి. శుక్రవారం వరకూ దేశీయ స్టాక్ మార్కెట్లలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.1,188.99 కోట్ల విలువైన షేర్లు కొనుగోలు చేశారు. గ్లోబల్ క్రూడాయిల్ బెంచ్ మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌పై 0.29 శాతం తగ్గి 76.67 డాలర్ల వద్ద తచ్చాడుతున్నది.

# పట్టు వదల్లే.. ఉత్కంఠ పోరులో టీమ్‌ఇండియా జయభేరి

**పుణె :** సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే 3-1తో చేజిక్కించుకుంది. రాజ్‌కోట్‌లో చేజారినా పుణెలో మాత్రం భారత్ పట్టు వదల్లేదు. శుక్రవారం పుణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) వేదికగా ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన పోరులో టీమ్‌ఇండియా 15 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. భారత్ నిర్దేశించిన 182 పరుగుల ఛేదనలో ఇంగ్లండ్ లక్ష్యానికి చేరువగా వచ్చినప్పటికీ 19.4 ఓవర్లలో 166కే పరిమితమైంది. హ్యారీ బ్రూక్ (26 బంతుల్లో 51, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), బెన్ డకెట్ (19 బంతుల్లో 39, 7 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. తన కెరీర్‌లో తొలి టీ20 ఆడిన హర్షిత్ రాణా (3/33), స్పిన్నర్ రవి బిష్ణోయ్ (3/28) అద్భుత బౌలింగ్‌తో భారత్‌ను గెలిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. టాపార్డర్ విఫలమైనప్పటికీ హార్దిక్ పాండ్యా (30 బంతుల్లో 53, 4 ఫోర్లు, 4 సిక్సర్లు), శివమ్ దూబె (34 బంతుల్లో 53, 7 ఫోర్లు, 2 సిక్సర్లు), రింకూ సింగ్ (30) రాణించడంతో 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. దూబేకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.హార్దిక్, దూబె పోరాటం 12/3.. రెండు ఓవర్లు ముగిసేసరికి భారత్ స్కోరిది! ఈ స్థితి నుంచి భారత్ 181/9తో ముగించిందంటే అది హార్దిక్, దూబె పోరాటమే. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడిన



పేసర్ సకీబ్ మహ్మూద్.. తాను వేసిన మొదటి ఓవర్లో శాంసన్ (1), తిలక్ (0), సూర్య (0)ను పెవిలియన్‌కు చేర్చడంతో భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ అభిషేక్ (19 బంతుల్లో 29, 4 ఫోర్లు, 1 సిక్స్) రింకూ నాలుగో వికెట్‌కు 45 పరుగులు జోడించి జట్టును ఆదుకున్నారు. రెండు ఓవర్ల వ్యవధిలో ఈ ఇద్దరూ నిష్క్రమించారు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హార్దిక్, దూబె ఇంగ్లీష్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఈ జోడీ ఆరో వికెట్‌కు 45 బంతుల్లోనే 87 పరుగులు జోడించడంతో భారత్ పోరాడగలిగే స్కోరును ప్రత్యర్థి ముందు నిలపగలిగింది.దూకుడుగా మొదలైనా..భారీ ఛేదనను ఇంగ్లండ్ దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (23), డకెట్ బౌండరీల వర్షం కురిపించడంతో తొలి పవర్ ప్లే 5 ఓవర్లకే ఇంగ్లండ్.. 53 పరుగులు చేసింది. కానీ బిష్ణోయ్ 6వ ఓవర్లో డకెట్.. సూర్య చేతికి చిక్కగా ఆ మరుసటి ఓవర్లోనే సాల్ట్‌ను అక్షర్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. బిష్ణోయ్ తన తరువాతి ఓవర్లో ప్రమాదకర బట్లర్ (2)నూ ఔట్ చేశాడు. దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన హర్షిత్ రాణా.. తన తొలి ఓవర్లోనే లివింగ్‌స్టన్ (9)నూ పెవిలియన్‌కు పంపి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు. హర్షిత్ వేసిన 14వ ఓవర్లో 6, 6, 4తో 25 బంతుల్లోనే అర్ధ శతకం బాదిన బ్రూక్‌ను వరుణ్ బోల్తా కొట్టించడంతో ఇంగ్లండ్ గాడి తప్పింది. అదే ఓవర్లో వరుణ్.. కార్స్‌నూ వెనక్కి పంపాడు. ఆఖర్లో ఓవర్టన్ (19) భయపెట్టినా రాణా అతడి ఆట కట్టించడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది.

# అండర్-19 టీ20 ఫైనల్లో యువ భారత్.. దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరు

**కౌలాలంపూర్ :** మహిళల అండర్-19 ప్రపంచకప్‌లో ఓటమన్నదే లేకుండా సాగుతున్న భారత అమ్మాయిలు.. వరుసగా ఈ టోర్నీ రెండో ఎడిషన్‌లోనూ ఫైనల్ చేరారు. శుక్రవారం కౌలాలంపూర్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన రెండో సెమీస్‌లో భారత జట్టు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రత్యర్థి జట్టు బ్యాటర్లు.. పరుణిక సిసోడియా (3/21), వైష్ణవి శర్మ (3/23) స్పిన్ మాయకు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 113 పరుగులే చేశారు. డెవిన పెరిన్ (45), కెప్టెన్ నోర్‌గ్రోవ్ (30) మినహా మిగిలినవారంతా సింగిల్ డిజిట్ కూడా దాటలేకపోవడంతో భారత్ ఎదుట స్వల్ప లక్ష్యం నిలిచింది. ఛేదనను టీమ్‌ఇండియా 15 ఓవర్లలోనే ఊదేసింది. ఓపెనర్లు కమిలిని (50



బంతుల్లో 56 నాటౌట్, 8 ఫోర్లు), తెలంగాణ యువ సంచలనం గొంగడి త్రిష (29 బంతుల్లో 35, 5 ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో లక్ష్యం మరీ చిన్నదైయింది. సెమీస్‌లో గెలిచిన భారత్.. ఆదివారం జరుగబోయే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. తొలి సెమీస్‌లో దక్షిణాఫ్రికా.. ఆస్ట్రేలియాపై 5 వికెట్ల తేడాతో గెలిచి తొలిసారి ఫైనల్‌కు చేరింది.స్పిన్ దెబ్బకు ఇంగ్లండ్ కుదేలుఈ టోర్నీలో అంచనాలకు మించి రాణిస్తూ ప్రత్యర్థి జట్టును కనీసం 75 పరుగులు కూడా దాటకుండా బెంబేలెత్తించిన టీమ్‌ఇండియా.. ఇంగ్లండ్‌తోనూ అదే జోరును కొనసాగించింది. పవర్ ప్లేలో కాస్త ప్రతిఘటించినా స్పిన్నర్ల రాకతో ఇంగ్లండ్ కుదేలైంది. ఐదో ఓవర్లో జెమీమ (9), జాన్సన్‌ను ఔట్ చేసి పరుణిక భారత్‌కు బ్రేక్ ఇచ్చింది. నోర్‌గ్రోవ్‌తో కలిసి పెరిన్ కాసేపు నిలబడినా 12వ ఓవర్లో అయూశి.. ఆమెను ఔట్ చేయడంతో ఆ జట్టు కోలుకోలేకపోయింది. వైష్ణవి లోయరార్డర్‌ను కట్టడి చేసింది. ఆఖర్లో అమూ(14) ఇంగ్లండ్‌ను వంద పరుగుల మార్కును దాటించి ఈ టోర్నీలో మొదటిసారి భారత్‌పై ఈ ఘనత సాధించిన జట్టుగా నిలిచింది. 01త్రిష ధనాధన్‌స్వల్ప ఛేదనను భారత్ దూకుడుగా ఆరంభించింది. ప్రిషా బౌలింగ్‌లో త్రిష లాంగాన్ మీదుగా రెండు బౌండరీలు బాదగా కమిలినీ ఓ ఫోర్ కొట్టింది. టిల్లీ 6వ ఓవర్లో త్రిష.. మరో రెండు ఫోర్లు సాధించింది. దూకుడుగా ఆడుతున్న త్రిషను 9వ ఓవర్లో బ్రెట్.. క్లీన్‌బౌల్డ్ చేయడంతో 60 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. త్రిష నిష్క్రమించాక కమిలిని దూకుడు పెంచి గెలుపు లాంఛనాన్ని పూర్తిచేసింది.

# కొత్త ఐటీ విధానంలో కనీస పన్ను మినహాయింపు పరిమితి ఎంతో తెలుసా..!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. బడ్జెట్‌లో కీలకమైన ఆదాయం పన్ను శ్లాబ్‌ల విషయమై మధ్య తరగతి వర్గానికి కాస్త రిలీఫ్ కల్పించారు. రూ.4 లక్షల వరకూ ఆదాయం పన్ను ప్రాథమిక మినహాయింపుకల్పించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నూతన ఆదాయం పన్ను విధానం కింద రూ.3 లక్షల వరకూ కనీస పన్ను మినహాయింపు కల్పించారు నిర్మలా సీతారామన్.2023-24లో నూతన ఆదాయం పన్ను విధానం ద్వారా కనీస పన్ను మినహాయింపు రూ.2.5లక్షలకే పరిమితం చేశారు. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దాన్ని రూ.3 లక్షలకు పెంచారు నిర్మలా సీతారామన్. వివిధ పన్ను పొదుపు పథకాలతో కలిసి ఉన్న పాత ఆదాయం పన్ను విధానంలో చివరిగా 2014 లో రూ.2 లక్షల నుంచి రూ.2.5 లక్షలకు మాత్రమే కనీస పన్ను మినహాయింపు పరిమితి పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది.కనీస పన్ను మినహా యింపు పరిమితికి మించి ఆదాయం పెరి గితే సదరు పన్ను చెల్లింపుదారులు కనీస శ్లాబ్ ఆదాయం పన్ను చెల్లిం చాల్సి ందే. కొన్ని ప్రత్యేకమైన కేసుల్లో తప్ప.. స్థూల పన్ను ఆధారిత ఆదాయం కొత్తగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకట ించిన కనీస




పరిమితిని దాటినా ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది.విధానానికి అనుగుణంగా పన్ను మినహాయింపులుప్రతి పన్ను చెల్లింపుదారుడికి సంబంధిత ఆర్థిక సంవత్సరంలో తాను ఎంచుకునే ఆదాయం పన్ను విధానాన్ని బట్టి కనీస పన్ను మినహాయింపు లభిస్తుంది. నూతన పన్ను విధానాన్ని ఎంచుకుంటే వయస్సుతో సంబంధం లేకుండా రూ.3 లక్షల వరకు మాత్రమే కనీస పన్ను మినహాయింపు లభిస్తుంది.ఒకవేళ, పన్ను చెల్లింపుదారుడు ఒక ఆర్థిక సంవత్సరంలో పాత ఆదాయం పన్ను విధానాన్ని ఎంచుకుంటే.. సంబంధిత వ్యక్తి వయస్సును బట్టి పన్ను మినహాయింపు లభిస్తుంది. సదరు వ్యక్తి వయస్సు 60 ఏండ్లలోపు అయితే పాత ఆదాయం పన్ను విధానంలో రూ.2.5 లక్షల వరకూ పన్ను మినహాయింపు లభిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహిళ అభిమానులకు లిప్‌కిస్ వివాదంపై స్పందించిన బాలీవుడ్ సింగర్ బాలీవుడ్ సింగర్



బాలీవుడ్ సింగర్ ఉదిత్ నారాయణ్ఈరోజు ఉదయం నుంచి వార్తల్లో ఉన్న విషయం తెలిసిందే. తన మ్యూజిక్ కన్సర్ట్‌లో భాగంగా.. మహిళ అభిమానులకు పెదవులపై ముద్దు పెట్టడంతో ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఘటనలపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. అనుమతి లేకుండా అలా ఎలా ముద్దు పెడతాడని కామెంట్లు చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదురుతుండటంతో తాజాగా దీనిపై స్పందించారు ఉదిత్ నారాయణ్.ఆయన మాట్లాడుతూ.. మహిళ అభిమానులకు నేనంటే చాలా ఇష్టం. కొంతమంది నాకు షేక్ హ్యాండ్ ఇస్తే.. మరికొంతమంది హగ్ ఇవ్వడానికి.. ఇంకొంతమంది కిస్ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే వారు అలా చేసినప్పుడు నేను కూడా వారిపై నాకున్న ప్రేమను తెలియజేయడానికే ఇలా చేస్తాను. ఇందులో ప్రేమ తప్ప వేరే ఉద్దేశం లేదు. కొంతమంది కావాలనే ఈ విషయాన్ని వివాదం చేస్తున్నారని ఉదిత్ చెప్పుకోచ్చాడు.ఉదిత్ నారాయణ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన గాత్రంతో బాలీవుడ్ సినిమాలకు ఎన్నో సూపర్ డూపర్ హిట్లు అందించాడు. బాలీవుడ్‌లో వీర్ జారా, జో జీతా వహి సికందర్, స్వదేశ్, దిల్ సే, దిల్ తో పాగల్ తదితర మ్యూజికల్ హిట్లను అందించాడు. తెలుగులో కూడా ఈ సింగర్ 'అందమైన ప్రేమరాణి', 'అందాల ఆడబొమ్మ', 'కీరవాణి రాగంలో', 'పసిఫిక్‌లో దూకేమంటే', 'అమ్మాయే సన్నగా' వంటి సూపర్ హిట్ పాటలు పాడి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు.

# రష్మిక మందన్నా డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే.. ఛావా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్‌తో ఇలా

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది.ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది.విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్ధతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది.

ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంట ుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు.

ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు.రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.



# జీతం రూ.12 లక్షల కంటే తక్కువ కావాలి సార్.. బడ్జెట్‌పై నెట్టింట పేలుతున్న మీమ్స్

2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా.. కేంద్రంలో ప్రధాన మిత్రపక్ష రాష్ట్రమైన బీహార్‌కు ఈ బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారని తెలిసిందే. దేశమంతా ఇప్పుడు ఎక్కడ చూసినా చర్చంతా బడ్జెట్ చుట్టూ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కాగా సోషల్ మీడియాలో తరచూ ట్రెండింగ్ టాపిక్‌గా నిలిచే వాటిపై ట్రోల్స్, మీమ్స్ రావడం కొత్తేమీ కాదు.ఇవాళ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కూడా ఫన్నీ మీమ్స్ నెట్టింట దర్శనమిచ్చాయి. నెటిజన్లు తాజా బడ్జెట్‌ను పాపులర్ సినిమాలోని పాత్రలతో లింక్ చేస్తూ మీమ్స్ చేస్తున్నారు. బడ్జెట్‌లో పదే పదే బీహార్ పేరు తెరపైకి రావడంతో.. యానిమల్, బ్రహ్మాస్త్ర సినిమాలతో మీమ్స్ చేశారు. యానిమల్‌లో రణ్‌బీర్‌కపూర్ నాన్న పేరును 196 సార్లు పలికితే.. బ్రహ్మాస్త్రలో అలియా భట్ 83 సార్లు శివ పేరును, పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బీహార్ పేరును 537 సార్లు పలికారంటూ మీమ్స్ క్రియేట్ చేశారు.




అంతేకాదు 2025 బడ్జెట్ తర్వాత బీహార్ ఇలా ఉండబోతుంది.. అంటూ శివాజీలో రజనీకాంత్ నడుచుకుంటూ వస్తుంటే క్షణాల్లో రోడ్లు, బిల్డింగ్స్‌తోపాటు జెట్ స్పీడ్‌లో అభివృద్ధి జరిగినట్టుగా నెట్టింట ఇప్పటికే వైరల్ అవుతోన్న ఓ వీడియోను ట్యాగ్ చేశారు. ఇప్పుడీ మీమ్స్ నెట్టింట తెగ హల్ చల్ చేస్తున్నాయి.వేతన జీవులకు భారీ ఊరట కలిగిస్తూ 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిచ్చారని తెలిసిందే. దీనినుద్దేశించి.. బడ్జెట్‌కు ముందు జీతం ఎంత తీసుకుంటారు.. మాట్లాడుదాం.. అంటే బడ్జెట్ తర్వాత రూ.12 లక్షల కంటే తక్కువ జీతం కావాలి సార్ అంటూ క్రియేట్ చేసిన మీమ్ ఫన్నీగా నెటిజన్ల అటెన్షన్‌ను తనవైపునకు తిప్పుకుంటోంది.

# 'తండేల్' ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా..

నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా నేడు ప్రీ రిలీజ్ వేడుకను



నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. "ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్" అంటూ పోస్ట్ పెట్టింది.

ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

## 59 ఏళ్ల వయసులో మూడో పెళ్లికి సిద్ధమైన స్టార్ హీరో..?

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది.

బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్




సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.కాగా, ఆమీర్ ఖాన్‌కు ఇప్పటికే రెండు వివాహాలైన విషయం తెలిసిందే. 1986లో రీనా దత్తాను ఆమీర్ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఐరా ఖాన్, జునైద్ ఖాన్ ఉన్నారు. ఐరాకు ఇటీవలే పెళ్లైంది కూడా. ఇక రీనా దత్తా ఆమీర్ జంట 2002లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2005లో చిత్ర నిర్మాత అయిన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఆజాద్ ఉన్నాడు. ఆ పిల్లాడు సరోసగీ ద్వారా జన్మించాడు. అయితే, కిరణ్ రావుతో కూడా ఆమీర్ విడాకులు తీసుకున్నాడు. 15 ఏళ్ల వివాహ బంధానికి 2021లో ముగింపు పలికారు. ఈ క్రమంలోనే మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ 59 ఏళ్ల వయసులో ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమైనట్లు

# ధనుష్ ఇడ్లీ కడైలో పాపులర్ యాక్టర్.. ఇంతకీ షూట్ ఎక్కడ జరుగుతుందో తెలుసా..?




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ అభిమానులను ఖుషీ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న ఇడ్లీ కడై. నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 4 ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని ఆకాశ్ (డెబ్యూ) తెరకెక్కిస్తున్నాడు.ఈ చిత్రంలో ప్రముఖ నటుడు అరుణ్ విజయ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ విషయం అధికారికంగా ఫైనల్ తాజా సమాచారం ప్రకారం ఇందులో విలన్‌గా కనిపించబోతున్నాడు. కోలీవుడ్ సర్కిల్ కథనాల ప్రకారం ఇడ్లీ కడై షూటింగ్ రామనాథపురంలో కొనసాగుతోంది. ప్రస్తుతం అరుణ్ విజయ్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఇక సిల్వర్ స్క్రీన్‌పై ధనుష్, అరుణ్ విజయ్ మధ్య ఫైట్ ఎలా ఉండబోతుందన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇప్పటికే లాంచ్ చేసిన ఫ్రీ లుక్, ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇటీవలే పొంగళ్ కానుకగా స్పెషల్ పోస్టర్లను కూడా విడుదల చేశారు. ఒక పోస్టర్‌లో ధనుష్, నిత్యమీనన్ చేనులో నిలబడి వర్షంలో తడిసి ముద్దవుతుండగా.. మరో పోస్టర్‌లో తెలుపు రంగు చొక్కా, లుంగీలో మర్రి చెట్టు కింద లేగదూడను పట్టుకొని కూర్చుండటం చూడొచ్చు.తిరు సినిమా తర్వాత నిత్యమీనన్, ధనుష్ కాంబోలో వస్తున్న ప్రాజెక్టు కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.!



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తారక్ సినిమా చేయబోతున్నాడు.రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలోనే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ఈ నెలలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి రెండో వారం లేదా మూడో వారంలో షూటింగ్ మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు పలువురు అగ్ర తారాలు షూటింగ్‌లో పాల్గోనబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తారక్ వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ షూటింగ్ అనంతరం నీల్ ప్రాజెక్ట్ మీదా ఫోకస్ చేయనున్నాడు తారక్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861